# విద్యార్థుల ఆరోగ్యం కూటమి ప్రభుత్వ బాధ్యత

## విద్యార్థులకు ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీలో మంత్రి సత్యకుమార్

**తెనాలి టౌన్ ఫిబ్రవరి3(ప్రభాతవార్త):** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 94,689 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కోట్లవ్యయంతో ఉచిత కంటి అద్దాలు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఆరోగ్యమైన చూపుతోనే విద్యలో మెరుగైన ఫలితాలు




పట్టణంలోని చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ హై స్కూల్ నందు లాంఛనంగా ప్రారంభించిన,రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మరియు స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, 6 నుంచి 18 సంవత్సరాల లోపు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమని నిర్ధారించిన వారికి సుమారు రూ. 2.52 సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మేలు చేకూరుతుందని, వారి విద్యాభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పలువురు ప్రభుత్వ అధికారులు, కౌన్సిలర్లు గోగిరెడ్డి మానస రెడ్డి, కొమరాబత్తుని జయపాల్, మరియు కోగంటి శివయ్య పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## నేడు మాజీ సీఎం జగన్ గుంటూరు పర్యటన

### అంబటి కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

**గుంటూరు ప్రభాతవార్త,ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి నేడు గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. రెండు రోజుల క్రితం అంబటి కుటుంబము కార్యాలయం పై జరిగిన దాడి నేపథ్యంలో అంబటి కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ రానున్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి గుంటూరు బయలుదేరుతారు ( వయా...మంగళగిరి, కాకాని, ఏటుకూరు బైపాస్ సర్వీస్ రోడ్, కేవీపీ (వీఐపీ) రోడ్, చుట్టుగుంట, కలెక్టర్ ఆఫీస్, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల మీదుగా సిద్దార్థనగర్‌లోని అంబటి నివాసానికి చేరుకుంటారు), టీడీపీ రౌడీల చేతిలో దాడికి గురైన మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంలో అంబటి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం మధ్యాహ్నం గుజ్జనగుండ్ల, స్తంభాల గరువు, కలెక్టర్ ఆఫీస్, చుట్టుగుంట, కేవీపీ (వీఐపీ) రోడ్, ఏటుకూరు బైపాస్ సర్వీస్ రోడ్, కాకాని, మంగళగిరి మీదుగా తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## మున్సిపల్ అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలి

### గుంటూరు జిల్లా కలెక్టర్

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన, ద్రవ వ్యర్థాలను పకడ్బందీగా నిర్వహణ చేసేలా మున్సిపల్ అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్



లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ట్ ఎన్ జీ టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో వ్యర్థాలను ఇంటి నుంచే సేకరించటంతో పాటు, పర్యావరణానికి హానీ లేకుండా నూరుశాతం సక్రమంగా నిర్వహించాలన్నారు. మురుగునీటిని పూర్తి గా శుద్ధి చేయాలన్నారు. తడి వ్యర్థాలతో ఎరువుల తయారీని నివాస ప్రాంతాల్లోని తయారుచేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రీసైకిలింగ్ వ్యర్థాలతో సంపద సృష్టించే ప్రాజెక్టులను మరింతగా విస్తరించాలన్నారు. పట్టణాల్లో సీవరేజ్ నీటిని శుద్ధి చేయడానికి అనుగుణంగా ఎస్టీపీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వెస్ట్ ను సైతం ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్న ఏజెన్సీ కి అందించాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ క్యాంటీన్ల నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ, పబ్లిక్ మరుగుదొడ్లు, శానిటేషన్, డ్రైయిన్ల క్లినింగ్ అంశాలపై పబ్లిక్ పెర్సెప్షన్‌లో ప్రజల ఫీడ్ బ్యాక్ మరింతగా మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాల సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ నగర పరిధిలో ఇంటింటి నుంచి తడి పొడి చెత్త వేరు చేసి సేకరించటం జరుగుతుందన్నారు. తడి వ్యర్థాలతో వివిధ ప్రాంతాల్లో 100 టన్నుల సామర్థం కలిగిన ఎరువుల తయారీ కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి డివిజన్ లో వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ కేంద్రాలను ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రతి రోజు 300 టన్నుల వరకు వ్యర్థాలను జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు పంపిస్తున్నామని తెలిపారు. మెటీరియల్ రీసైక్లింగ్ కు 10 టన్నులు వరకు తరలిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఎంటీఎంసీ మున్సిపల్ కమిషనర్ అలీం బాషా, తెనాలి మున్సిపల్ కమిషనర్ జెఆర్ అప్పలనాయుడు, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమా బేగం, సీఎంహెచ్ఓ శాంతి కళా, ఈఈ సుందర రామిరెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇంజనీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### తెనాలి వైద్యశాలను సందర్శించిన

## వైద్యఆరోగ్య శాఖమంత్రి

**తెనాలి టౌన్ ఫిబ్రవరి3(ప్రభాతవార్త):** తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలను మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి సందర్శించారు. అనంతరం



జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించి, వార్డులోని పేషంట్లను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో, పేదల ఆరోగ్యానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని, మౌలిక సౌకర్యాల కల్పనకు, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం హాస్పిటల్ లో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. వైద్యశాలలో ఏర్పాటుచేసిన ఆధునిక వైద్య పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాల సూపరిండెంట్ సౌభాగ్యవాణి మరియు సిబ్బంది, ఇతర ప్రభుత్వ అధికారులు, పలువురు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## తిరునాళ్ళ ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

-భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలి
-ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
-అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాట్లు చేయాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని శ్రీ బాలకోటేశ్వర స్వామివారి(క్వారీ) తిరునాళ్ళ అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా జరిగేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. స్థానిక దేవాలయం కార్యాలయంలో జరిగిన అన్నిశాఖల సమీక్షా సమావేశంలో పలు



సూచనలు చేశారు. ప్రతి భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అదే సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా పోలీసులు జాగ్రత్తలు పాటించాలన్నారు. భక్తులకు త్రాగునీరు, అత్యవసర వైద్య శిబిరాలు తదితరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమాచార కేంద్రం ఏర్పాటు చేసి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. తిరునాళ్ళ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ప్రభలు ఏర్పాటు చేసే నిర్వాహకులు నిబంధనలు పాటించాలన్నారు. తిరునాళ్ళ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ప్రజలు, భక్తులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తిరునాళ్ళకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరిం చారు. సమావేశంలో ప్రత్యేకాధికారి కంభంపాటి శ్రీనివాస్, తహశీల్దార్ కళ్ళం శ్రీనివాసశర్మ, తెనాలి డిఎస్పీ జనార్ధనరావు, పొన్నూరురూరల్ సిఐ కృష్ణయ్య, దేవాలయం ఛైర్మన్ అనంతలక్ష్మీనారాయణ, ఎంపిడిఓ, మైలా వెంకటరామరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆసిపన్ను బకాయల వసుళ్ళకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి : మేయర్,కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ( ప్రభాత వార్త ) :** గుంటూరు నగరంలో కార్పొరేషన్ కు సంబంధించి ఆస్తి పన్ను బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ కే మయూరి అశోక్ లు అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో మంగళవారం రెవెన్యూ విభాగం




అధికారులతో ఆస్తిపన్ను వసూళ్ళు, నీటి కులాయి చార్జీలు, ఖాళీ స్థలం పన్ను వసూళ్ళు, మంచినీటి కొళాయి మీటర్ చార్జీలు, డిఎన్ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్ల తదితర అంశాలకు సంబంధించి బకాయిల వసూళ్లపై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. డిప్యూటీ కమిషనర్ల పర్యవేక్షణలో పన్ను వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. సచివాలయాల వారీగా అడ్మిన్ రెవెన్యూ సెక్రటరీలు, జీఎంసి రెవెన్యూ అధికారులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని త్వరితగతిన బకాయిల వసూలు పై దృష్టి సారించాలన్నారు. నగరాభివృద్ధికి పన్నువసుల్లె కీలకమని ప్రజలు గుర్తించి సకాలంలో బకాయిలు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. బకాయిల ఉసులపై నోటీసులు జారీ చేయాలని, అయినప్పటికీ స్పందించకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా కుళాయి కనెక్షన్ల తొలగింపు అటువంటివి చేపట్టాక అయినా స్పందన లేకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు చేయాలని ఆదేశించారు. జీఎంసి షాపుల అద్దె వసూళ్లకు సంబంధించి ప్రత్యేక దృష్టి సారించాలని, అదేవిధంగా ఖాళీగా ఉన్న షాపులను బహిరంగ వేలం నిర్వహించి అద్దెకు ఇవ్వాలని సూచించారు. ఆస్తి పన్ను వసూళ్లకు సంబంధించి డిమాండ్ షిప్పులను ప్రతిరోజు ఎన్ని పంపిణీ చేశారో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, ఆర్వోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు కార్యాలయం, ఇంటిపై దాడి ఘటనపై కేసు నమోదు..!

-31 మందిపై గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు..
-కేసులో ఏ1గా ఎమ్మెల్యే గల్లా మాధవి, ఏ2గా ఎమ్మెల్యే గల్లా మాధవి భర్త గల్లా రామచంద్రరావు...

**గుంటూరు,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి అంబటి రాంబాబు కార్యాలయము ఇంటిపై జరిగిన దాడి కేసులో 31 మందిపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. అంబటి అంబటి కార్యాలయంతో పాటు ఇంటి పై జరిగిన దాడి కేసులో పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసు నమోదు చేశారు. దాడి కేసులో ఠి1 పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఠి2 ఎమ్మెల్యే భర్త గల్లా రామచంద్ర రావు పై కేసులు నమోదు చేశారు. వీరితోపాటు మరికొంతమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్రిక్తతలు సృష్టించడంతోపాటు దాడి చేసిన కేసు కేస్ పై పోలీసులు సమగ్ర విచారణ చేస్తున్నారు. అంబటి రాంబాబు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదయ్యాయి.

## వైభవంగా పెదవడ్లపూడి శ్రీసత్య శిరిడి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరంలో మంగళవారం మందిరం 20వ వార్షికోత్సవ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ బాబా వారిని రంగురంగు పూలమాలతో విశేషంగా అలంకరించారు. ఉదయం కాగడా హారతితో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. బాబా వారికి పాలాభిషేకం, అన్నాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళగిరి పట్టణ పరిసర ప్రాంతాల నుండే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దీంతో మందిరం పరిసర ప్రాంతం భారీగా భక్తులతో పోటెత్తిపోయింది. వివిధ రంగాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు హాజరై







బాబా వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర జలవనురుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బాబావారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం, సుధారాణి దంపతులు మంత్రులు, ఉన్నతాధికారులకు ఘనమైన మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ పాతూరి మంత్రి నిమ్మల, ప్రముఖులను బాబా వారి శేష సత్కరించి బాబా చిత్రపటాలను అందజేశారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ తదితరులు బాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. వార్షికోత్సవంలో సినీ సంగీత గాయనీ, గాయకులచే సంగీత విభావరి, ప్రముఖ కళాకారులచే నిర్వహించిన హాస్యవల్లరి, డూప్ స్టార్స్, టాకింగ్ డాల్, మిమిక్రీ వంటి సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామినేని ఫౌండేషన్ చైర్మన్ రామినేని ధర్మప్రచారక్, మందిరం నిర్వాహకులు పాతూరి శ్రీనివాసరావు, అన్నే శరత్, యేళ్ల ప్రవీణ్, గడ్డిపాటి సాంబశివరావు, జవ్వాది అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ తెదేపా కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్

**గుంటూరు వెస్ట్, జనవరి 3,ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల నుండి



అర్జీలు స్వీకరించి, వెంటనే వాటిని పరిష్కరించ వలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ..... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, గత నాలుగు నెలలుగా ఈ కార్యక్రమం కొనసాగుతూ, వచ్చిన సమస్యల్లో 80-90 శాతం వరకు పరిష్కారం అందించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గ్రీవెన్స్‌లో చిట్టీ పాటల మోసాలు, గంజాయి వినియోగం, ఈవ్‌టీజింగ్, వీధి దీపాలు, కాంపౌండ్ వాల్ సమస్యలు వంటి పలు అంశాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఉపాధి కల్పన, పెన్షన్లు, ఇళ్ల స్థలాలపై వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం విధానాల ప్రకారం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రోడ్లు, డ్రైన్ల సమస్యలపై పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.



## రజత పతకం సాధించిన హోంగార్డును అభినందించిన ఎస్పీ

**గుంటూరుక్రైమ్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** 46వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన హోం గార్డ్ జి. కృష్ణ కిషోర్‌ను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. కేరళ రాష్ట్రం తిరువనంతపురం నగరంలోని చంద్రశేఖర్ నాయర్ స్టేడియంలో జనవరి 28 నుండి ఈ నెల 1 వరకు నిర్వహించిన 46వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్



ఛాంపియన్‌షిప్ - 2026లో గుంటూరు జిల్లా హోం గార్డ్ జి. కృష్ణ కిషోర్ గణనీయమైన ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలలో 30+ వయో వర్గం - 5 కిలోమీటర్ల రేస్ వాక్ ఈవెంట్లో పాల్గొన్న ఆయన 00:32:40.2 సెకన్లలో రేస్ పూర్తి చేసి రెండవ స్థానం సాధించి రజత పతకాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా మంగళవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో హోం గార్డ్ జి. కృష్ణ కిషోర్ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయాన్ని ఎస్పీకి తెలియజేయగా, ఎస్పీ ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే పోటీలలో కూడా మరిన్ని విజయాలు సాధించి గుంటూరు జిల్లా పోలీస్ శాఖకు మరింత గౌరవంతీ సుకురావాలని ఎస్పీఆకాంక్షించారు.

## పోలీసు సిబ్బందికి యోగ శిక్షణ

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** యోగా వలన శారీరక దృఢత్వం, మానసిక స్థిరత్వం, ఆలోచనా సామర్థం పెరుగుతాయని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం సిబ్బందికి గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న "మొబిలైజేషన్ (శిక్షణ) కార్యక్రమం"లో భాగంగా,



మంగళవారం గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా అభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి వివిధ యోగాసనాలు, శ్వాసాభ్యాసాలు చేయించడమే కాకుండా, యోగా ద్వారా కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలు గురించి వివరించారు. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పోలీస్ శాఖ వంటి సేవా రంగంలో అత్యంత అవసరమని అదనపు ఎస్పీ తెలిపారు. యోగా, ధ్యానం మనిషి శారీరక-మానసిక స్థితిగతులను సానుకూలంగా మార్చగల శక్తిని కలిగి ఉంటాయని, నిరంతర యోగా అభ్యాసం వలనఆలోచనా విధానం, నిర్ణయాత్మక సామర్థం మెరుగుపడుతాయని, మానసిక స్థిరత్వం, ప్రశాంతత పెరుగుతాయని, ఒత్తిళ్లు, విధుల్లో వచ్చే మానసిక ఒడిదుడుకులను అధిగమించే శక్తి పెరుగుతుందని క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ పెరిగి, దురలవాట్లకు దూరంగా ఉండేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. పోలీస్ విధుల్లో ఉండే అధిక ఒత్తిడి, రాత్రి విధులు, అత్యవసర పరిస్థితుల్లో పనిచేయడం వంటివి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని, అలాంటి పరిస్థితుల్లో యోగా, ధ్యానం పోలీస్ సిబ్బందికి మానసిక రక్షణ కవచంలా పనిచేస్తాయని వివరించారు. యోగా అభ్యాసం వలన శ్వాస నియంత్రణ మెరుగుపడి, అత్యవసర పరిస్థితుల్లోనూ



ప్రశాంతంగా స్పందించే సామర్థం పెరుగుతుందని అన్నారు. యోగా నిత్యాభ్యాసం వలన గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, మానసిక ఆందోళనలు తగ్గి, విధి నిర్వహణలో సమర్థత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు తో పాటు, ఏఆర్ డీఎస్పీ సంకురయ్య, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, సురేష్, శివరామకృష్ణ, శ్రీనివాసరావు, రామకృష్ణ రెడ్డి తదితర పోలీస్ అధికారులు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఓరిజినల్ లింకు దస్తావేజు పోయినది**

బాపట్ల జిల్లా, చుండూరు (మం) తొట్టెంపూడి గ్రామ కాపురస్తుడు ఆళ్ళ కోటిరెడ్డి గారి కుమారుడు ఆళ్ళ పూర్ణచంద్రారెడ్డి గారికి చెందిన 17-2-1990న చేబ్రోలు సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఓరిజినల్ లింకు దస్తావేజు నెం. 158/1990 జిరాక్స్ నిమిత్తము పొన్నూరు ఐలెండ్ సెంటర్‌లో తీసుకొని వస్తుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెం. సంప్రదించగలరు. 9701406048

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

మాచర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్సై పల్లపు రమేష్



హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వలన్ల కలిగే నష్టాలను, నూతనంగా చేపట్టిన చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న రుగ్మతలు, సంఘ వ్యతిరేక కార్యకాలపాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కలిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావంతో మెలిగి, నైపుణ్యంతో, నైతిక విలువలత కూడిన విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నతమైన స్థితికి ఎదగాలని కళాశాల కరస్పాండెంట్ పఠాన్ నాగూర్‌వలి కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మర్రి వెంకటనారాయణ, ఆంజనేయశాస్త్రి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు సిట్ నివేదికపై చర్చించాలి

మాచర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఈ నెల 11న జరగనున్న అసెంబ్లీ సమావేశానికి వైసీపీ 11 మంది ఎమ్మెల్యేలు హాజరై శ్రీవారి లడూ ప్రసాదంపై సీబీఐ దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ నివేదికపై చర్చించాలని మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు అన్నారు. రాష్ట్రంలో ప్రతి సమస్యకు కులరంగుతో రచ్చ చేయాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా జగన్మోహనరెడ్డి మాట్లాడిన తీరు సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరిని



కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. జనసేన రాష్ట్ర అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అసెంబ్లీలో కల్తానెయ్యితో లడ్డూ తయారీ, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అంశాలను చర్చించాలని తీర్మానించడం అభినందనీయమని రామాంజనేయులు పేర్కొన్నారు.

## సీనియర్ ఖోఖో విజేతలుగా ఒప్పిచర్ల విద్యార్థులు

కారంపూడి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: విజ్ఞాన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో బాల మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన క్రీడల్లో కారంపూడి మండలం ఒప్పిచర్ల హైస్కూల్ విద్యార్థిని ఖోఖో సీనియర్ బాలికల విభాగంలో



ప్రథమస్థానం సాధించారని హెచ్‌ఎం విలియం శౌరిబాబు తెలిపారు. జిల్లా, రాష్ట్రస్థాయి ఖోఖో లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న రత్తయ్యను మంగళవారం జరిగిన అభినందన సభలో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాల్యానాయక్, హనుమంతరావు, నిర్మల, రమాదేవి, అబ్దుల్ రఫి, బలరాం, కిరణ్, కుమారి, సీతామహాలక్ష్మి, రెడ్డిఅంకయ్య, అపర్ణ, యశోదదేవి, నాసర్, పెద్దబ్బాయి, అనుపమ, సంధ్యారాణి, పూజిత, ఏపోలయ్య, గ్రామస్థులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పేటసన్నెగండ్ల, ఒప్పిచర్ల వైసీపీ గ్రామ కమిటీల నియామకం

కారంపూడి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: వైసిపి పేటసన్నెగండ్ల, ఒప్పిచర్ల గ్రామాలకు సంబంధించి గ్రామకమిటీలను ఎంపిక చేసినట్లు కారంపూడి మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం మంగళవారం తెలిపారు. పేటసన్నెగండ్ల వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా మారాబత్తుల శ్రీనివాసరావు, యువజన విభాగం అధ్యక్షునిగా మారాబత్తుల శ్రీనివాసరావు, యువజన విభాగం అధ్యక్షునిగా రాయపాటి మహేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా పల్లపాటి జ్యోతి, రైతు విభాగం అధ్యక్షునిగా గుత్తికొండ వెంకటరామయ్య, విద్యార్థి విభాగం బెల్లంకొండ ప్రసన్నాంజనేయులు, సోషల్ మీడియా అధ్యక్షునిగా గాడిపర్తి వేణు, బీసీ విభాగం అధ్యక్షునిగా తోడేటి అంబారావు, ఎస్సీ విభాగం అధ్యక్షునిగా మామిడి జయరావు, ఎస్టీ విభాగం వడితె రామాంజినాయక్, మైనార్టీ విభాగం అధ్యక్షునిగా షేక్ సుభాని, వలంటీర్ల విభాగం అధ్యక్షునిగా జవ్వాజి



వెంకటేశ్వర్లును నియమించినట్లు తెలిపారు. ఒప్పిచర్ల గ్రామ పార్టీ అధ్యక్షునిగా ద్రోణాదుల శంకర్, యువజన విభాగం అధ్యక్షునిగా గాడిపర్తి రవి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కాట ప్రమీల, రైతు విభాగం అధ్యక్షునిగా చాగంటి శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా చిరుమామిళ్ల వెంకట శివసాయి, సోషల్ మీడియా అధ్యక్షునిగా షేక్ చాంద్‌బాషా, వలంటీర్ల విభాగం పంగులూరి అంజయ్యలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పరిశీలకులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పేటసన్నెగండ్ల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్యతోపాటు ఒప్పిచర్ల, పేటసన్నెగండ్ల పరిశీలకులు పాల్గొన్నారు.

## పసిపిల్లల అక్రమ విక్రయ ముఠా గుట్టు బట్టబయలు!

### - కారంపూడి , బొల్లాపల్లి ముఠా కీలకపాత్ర....

కారంపూడి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పశ్చిమ బెంగాల్ నుంచి పసిపిల్లలను కిడ్నాప్ చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా గుట్టు రట్టయింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన 16 నెలల పసిపాపను కిడ్నాప్ చేసి నల్గొండ జిల్లాలో విక్రయించిన ఘటన వెలుగులోకి రావడంతో ఈ అక్రమ దందా సంచలనంగా మారింది. ఈ వ్యవహారంలో పల్నాడు జిల్లా కారంపూడి బొల్లాపల్లి మండలాలకు చెందిన వ్యక్తులు కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 16 నెలల పసిపాపను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి మధ్యవర్తుల సహకారంతో ఏపీ – తెలంగాణ రాష్ట్రాలకు తరలించినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం నల్గొండ ప్రాంతంలో ఆ చిన్నారిని విక్రయించినట్లు అధికారులు గుర్తించారు.

**కారంపూడి – బొల్లాపల్లి ముఠాపై అనుమానాలు**

పసిపిల్లల అక్రమ విక్రయాల్లో కారంపూడి, బొల్లాపల్లి మండలాలకు చెందిన కొందరు వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. పిల్లలను కొనుగోలు చేసేవారు, తరలించేవారు, విక్రయించేవారు వేర్వేరు పాత్రల్లో పనిచేస్తూ బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. పశ్చిమబబెంగాల్ నుంచి ప్రత్యేక దర్యాప్తు బృందం కారంపూడికి చేరుకుంది. స్థానిక పోలీసుల సహకారంతో కారంపూడి, బొల్లాపల్లి మండలాల్లో ముఠా సభ్యుల కదలికలపై ఆరా తీశారు. అంతర్రాష్ట్ర స్థాయిలో పసిపిల్లల అక్రమ విక్రయాలపై లోతైన దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని అధికారులు వెల్లడించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మరియ బాబు, వైదన వెంకట్

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ::ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా మహాసభకు సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్లు సోమవారం హాజరయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం



జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా షేక్ హుస్సేన్, అధ్యక్షులుగా మరియ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వైదన వెంకట్, కోశాధికారిగా దాసరి వరహాలు జిల్లా కమిటీ సభ్యులుగా శ్రీపతి కోటేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, రంగనాయకులు, సోమవరపు దావీదు, నేరెళ్ల కొండలు, జమ్మలమడుగు వెంకటేశ్వర్లు, కొణతం దావీదు, కోటేశ్వరరావు, కాశీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని రాష్ట్ర నాయకత్వం అభినందించా రు. అధ్యక్ష కార్యదర్శులు మరియ బాబు, వైదన వెంకట్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మిక సంఘం పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. గ్రామాలలో వ్యవసాయ కార్మికులు పడుతున్న ఇబ్బందులను సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఎన్నికైన సంఘ నాయకులను సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు అభినందించారు.

## షేక్‌షాహిద్‌కు డాక్టర్ గోపిరెడ్డి నివాళులు

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :: ప్రముఖ మీడియా సంస్థలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన షేక్ షాహిద్ కు పలనాడు జిల్లా వైయస్సార్సీపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం నివాళులర్పించారు. తాడికొండ నియోజకవర్గం బేతపూడి గ్రామంలో షేక్ షాహిద్ గుండెపోటుతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసు కున్న డాక్టర్ గోపిరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మీడియా రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన



కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట పార్టీ నాయకులతో పాటు మీడియా ప్రతినిధులు ఉన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పన్ను ఎగవేతలు అరికట్టండి: జీఎస్టీ సమన్వయ సమావేశంలో కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాలు

నరసరావుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ::జిల్లాలో పన్ను ఎగవేతలను అరికట్టాలని, చట్ట ప్రకారం ప్రభుత్వానికి దక్కాల్సిన ప్రతి ఒక్క రూపాయి వసూలు అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్



కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జీఎస్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలు, భూ సర్వే పురోగతి ప్రజల అర్జీల పరిష్కారంపై సుదీర్ఘ సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పన్ను వసూళ్లకు సంబంధించిన విషయంలో పన్నుల శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కోరారు. శాఖల వారీగా వ్యాపార సంస్థలకు సంబంధించిన వివరాలు పన్నుల శాఖకు ఇవ్వాలన్నారు. ఆయా సంస్థలు సక్రమంగా పన్నులు చెల్లించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలం వ్యాపారంలో కొనసాగలరని స్పష్టం చేయాలన్నారు. ఈ సమావేశానికి వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు జాయింట్ కమిషనర్ జాన్ స్టీవెన్ పాత్రో, డిప్యూటీ కమిషనర్ జి. మురళీకృష్ణ, ఎల్.డి.ఎం. రాంప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్

నరసరావుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ::ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను శుక్రవారం 6న నిర్వహిస్తున్నామని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృషికా శుక్ల సూచించారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. సత్తెనపల్లి విద్యాకేంద్రం డిగ్రీ మరియు పీజి కళాశాలలో నందు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా మరియు పరిసర ప్రాంత యువతి, యువకులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 30 కి పైగా బహుళ జాతి




కంపెనీలు పాల్గొంటున్నాయన్నా రు. టెక్ మహేంద్ర, వి చేంజ్ సొలుషన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, అక్రోసాఫ్ట్ సొల్యూషన్, మాస్టర్ మైండ్, ఇఎస్ఎల్, ప్రీమియర్ ఎనర్జీస్, మెడ్ ప్లస్ ఫార్మసీ మరియు హెట్రో డ్రగ్స్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 13,000 - 35,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమనికి పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటీయఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి విభాగముల వారు అర్హులన్నారు. 1835 సం++ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలని సూచించారు.

## పల్నాడు వైభవాన్ని చాటేలా భారీ విద్యుత్ ప్రభలు

### -కోటప్పకొండ తిరుణాళ్లకు ప్రత్యేక ఆకర్షణ: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ::మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలో ఏర్పాటు చేయనున్న భారీ విద్యుత్ ప్రభలు పల్నాడు జిల్లా సంస్కృతి, సాంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించేలా ఉంటాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. తిరుణాళ్ళలో ఈసారి ప్రధాన ఆకర్షణగా నిలిచేది ఈ విద్యుత్ ప్రభలేనని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కోటప్పకొండ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షలాది భక్తులు తరలివచ్చే



నేపథ్యంలో ఎక్కడా అసౌకర్యం కలగకుండా శుభ్రత పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం తిరుణాల కోసం జరుగుతున్న ముమ్మర ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి తిరునాళ్ల మహోత్సవాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నరసరావుపేట మండ లం గురవాయపాలెం, చిలకలూరిపేట మండలం అప్పాపురంలో నిర్మిస్తున్న భారీ విద్యుత్ ప్రభలను ఎమ్మెల్యే పరిశీలించారు. కళాత్మక రూపకల్పనతో, ఆధునిక లైటింగ్ సాంకేతికతతో రూపొందుతున్న ఈ ప్రభలు భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఉంటాయని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం కంటే ఈసారి మరింత వైభవంగా తిరుణాళ్ళ ను నిర్వహించేందుకు ప్రభుత్వం, స్థానిక ప్రజలు, కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, కోటప్పకొండ మహాశివరాత్రి తిరుణాలను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు.

## పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పట్టణంలోని పెద్దచెరువులోని జవహర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్



చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరుస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కొనియాడారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించి తమ తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

రొంపిచర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎన్జీవో కాలనీ ఆయిల్ మిల్లు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, కార్మికులకు 8 గంటల పని దినం కొనసాగించాలని, లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పీఎం మోడీ వినాశకర ఆర్థిక విధానాలను విడనాడాలని కార్మిక చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్. సత్యనారాయణ రాజు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, సిపిఐ మండల కార్యదర్శి రొద్ద అంజిరెడ్డి, కోయ శీను, ఏఐటియుసి నాయకులు పూర్ణచంద్రరావు, చంద్రపాలు, శీను, సాంబయ్య పాల్గొన్నారు.

## సత్తెనపల్లి పట్టణాభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు: ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణ అభివృద్ధికి ఐదు కోట్ల నిధులను పురపాలక శాఖ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల సత్తెనపల్లి పట్టణంలో మంత్రి నారాయణ పర్యటన సందర్భంగా అభివృద్ధి పనులకు రూ.5 కోట్లు, పురపాలక సంఘ నూతన కార్యాలయం భవన నిర్మాణానికి మరో రూ.2 కోట్లు విడుదల చేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరిన విషయం విదితమే. కాగా, మంత్రి నారాయణ స్పందించి అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈనేపథ్యంలో మంత్రి నారాయణతోపాటు 'కూటమి' ప్రభుత్వానికి ఎమ్మెల్యే 'కన్నా' ధన్యవాదాలు తెలిపారు.



## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత





సత్తెనపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కన్నా అర్హులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎం సహాయనిధికార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని తెలిపారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదికలో జరిగిన కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధికి చెందిన 30మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.19,67,969 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతల బతుకులు మారాలన్నదే 'కూటమి' ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ముప్పాళ్ల మండలం పలుదేవర్లపాడు గ్రామంలో ప్రభుత్వ రాజముద్ర తో ఉన్న పాస్ పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే కన్నా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం లాభసాటి కావాలని, అన్నదాతల బతుకులు మారాలనేది కూటమి ప్రభుత్వ ధ్యేయంగా తెలిపారు. గతంలో జగన్ హయాంలో ఆరాచక ,రాక్షస పాలన సాగిందన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. జగన్ ప్రభుత్వం భూకబ్జాలు చేసిందని, .తమ సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాల పై రైతుల కోరిక మేరకు, ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకం పైనే కాకుండా, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రూ.700



కోట్ల ప్రజా ధనంతో తన ఫోటో వేసుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అందరి ఆస్తులు ,హక్కులు తనవేనని భావించిన జగన్ పట్టాదారు పాసుపుస్తకాలపై దేశంలో ఎక్కడలేని విధంగా జగన్ పోటోలు వేశారన్నారు. జగన్ కు పిచ్చి ముదిరి సరిహద్దు రాళ్లపై జగన్ బొమ్మలు వేసిన పరిస్థితి అప్పట్లో నెలకొందన్నారు. ఆరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారని కన్నా పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే తలలు నరుకుతం అనే వ్యాఖ్యలు సరికాదన్నారు. ప్రజాపరిపాలనకు జగన్ అనర్హుడు అని పేర్కొన్నారు. అరాచక శక్తుల పై ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేవారు. 'రప్పా రప్పా ...నరుకుతాం' అనే జగన్ మాటలకు ప్రేరణతో వైసీపీ శ్రేణులు ఆరాచకం సృష్టిస్తున్నారని అన్నారు.

## చింతపల్లి శ్రీనివాసరావుకు డాక్టర్ 'గజ్జల' ఘననివాళి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: సత్తెనపల్లి రూరల్ మండలం అబ్బూరు గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతిచెందారన్న సమాచారం తెలుసుకున్న నియోజకవర్గ



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి సంతాపం తెలిపారు. అబ్బూరి గ్రామంలోని శ్రీనివాస రావు నివాసానికి వెళ్లి శ్రీనివాసరావు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచి గొల్ దారి అన్నపూర్ణమ్మ , అబ్బూరు కొండలు , మల్లి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో చేనేతకు మొండిచేయి

### -ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో చేనేత కార్మికులకు మొండి చేసి చూపిందని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఫణిదం చేనేత సహకార సంఘం బిల్డింగ్ సమీపంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాలకృష్ణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం చేనేత మరియు జౌళి శాఖ కు 5272 కోట్ల రూపాయలు కేటాయించి చేనేత రంగానికి కేవలం 200 కోట్లు మాత్రమే కేటాయించటం దారుణమని అన్నారు. పవర్ లూమ్ పోటీకి చేనేతరంగం కనుమరుగవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సంక్షోభంతో చేనేత



కార్మికులకు తగిన పని లేక వస్తున్న వేతనం చాలక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రతిపక్షంలో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో 2900 కోట్ల రూపాయలు ప్రవేశపెట్టగా బిజెపి మేము అధికారంలోకి వస్తే సంవత్సరానికి 5 వేల కోట్లు కేటాయిస్తామని పార్లమెంటులో మాట్లాడటం జరిగిందని అన్నారు. కానీ బిజెపి అధికారంలోకి వచ్చి న 13 సంవత్సరాల కాలంలో 5093.56 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేనేతను మరణశయ్యంపైకి నెట్టిందని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్షత వహించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పవర్ లూమ్ ను ప్రోత్సహిస్తూ చేనేతను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న జరిగే చలో మంగళగిరి మహాగర్జనలో చేనేత కార్మికులు, చేనేత శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. చలో మంగళగిరి మహా గర్జన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. సంఘం జిల్లా కార్యదర్శి ఎ వీరబ్రహ్మం, కమిటీ సభ్యులు పి ప్రభాకర్ రావు వి చిన్నదిబ్బయ్య, మోపర్తి బాబు రాజు, జి యేసు రత్నం, బిట్రా పానకాలు, గడ్డం సుస్సులో వ్,కట్ట రమాదేవి పాల్గొన్నారు.

## 'కార్మిక శాఖలో సమస్యలు పరిష్కరించాలి'

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ::కార్మిక సంక్షేమ శాఖలో 2019 నుండి ఇప్పటివరకు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగలేదని, చర్యలు తీసుకోవాలని అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. నాయకులు ఉదయగిరి వెంకటస్వామి మాట్లాడుతూ సంక్షేమము అనగా కార్మిక శాఖలో సభ్యత్వం పొందిన కార్మికునికి



అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు ఉదయగిరి వెంకటస్వామి తెలిపారు.

## సౌత్ జోన్ వర్సిటీ ఖోఖో టోర్నమెంట్ కు ఎంపికైన ఎన్ఈసి విద్యార్థిని

నకరికల్లు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ::సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో ఉమెన్ టోర్నమెంట్ కు స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల (ఎన్ఈసి) కు చెందిన జి. రమ్య అఖిల ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. జనవరి 31వ తేదీన గుడ్లవల్లేరులోని ఎస్.ఆర్.జిఈసి కళాశాలలో నిర్వహించిన జెఎన్టీయూ కాకినాడ ఖోఖో మెన్ అండ్ ఉమెన్ సెంట్రల్ జోన్ కమ్ సెలక్షన్ ట్రయిల్స్ లో రమ్య అఖిల ఎన్ఈసి జట్టు నుంచి ఉత్తమ ప్రతిభ కనపరచడంతో పాటు, యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యిందన్నారు. ఏప్రిల్ నెల 2 6 వరకు తిరుపతి లోని వెంకటేశ్వర యూనివర్సిటీ వారు నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో ఖో ఉమెన్ టోర్నమెంట్ లో జెఎన్టీయూ కాకినాడ ఉమెన్ ఖో ఖో జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రమ్య అఖిలను కళాశాల చైర్మన్ ఎం.వి. కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఎం.ఎస్ చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎమ్ బి ఏ విభాగాధిపతి డాక్టర్ ఇ. అంకిరెడ్డి, ఏఓ ఐ. శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు యల్. కృష్ణారెడ్డి, యన్. ఆంజనేయులు, పి. విజయ్ కుమారులు సన్మానించి, అభినందించారు.



# బాపట్ల జిల్లా వార్త



## కుష్టు వ్యాధి పై అవగాహన సదస్సు



**భట్టి ప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** జాతీయ కుష్టు వ్యాధి నివారణలో భాగంగా భట్టిప్రోలు ఎఇఎల్ పాఠశాల పరిసరాలలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు,ర్యాలీలు నిర్వహించారు.విద్యార్థులతో కుష్టు వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు.కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించి వారిపట్ల సమాజంలో వివక్షత చూపకుండా గౌరవించాలని భట్టిప్రోలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మంగరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం కె.కుమారి,అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు,ఉపాధ్యాయులు కె.రమాదేవి,పి.వెంకటేశ్వరమ్మ, ఎ.గాయత్రి,కె.ప్రమీల,జె.నిర్మల,కె.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు మాజీ మంత్రులపై కేసుల నమోదు



**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్‌లపై భట్టి ప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మంగళవారం తెలిపారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లపై వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీకి చెందిన అంబటి రాంబాబు, జోగి రమేష్‌లు అనుచిత వ్యాఖ్యలు చేసినందున ఫిర్యాదు చేశానన్నారు. బాధ్యతాయుతమైన ఉన్నత పదవులలోఉన్న ప్రముఖుల పట్ల,వారి కుటుంబ సభ్యుల పట్ల బహిరంగంగా దుర్భాషలాడి,అనుచిత వ్యాఖ్యలు చేయడం చట్టరీత్యా నేరమని సాయిబాబా చెప్పారు.ఇరువురు మాజీ మంత్రులపై భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు.అమర్తలూరు,కొల్లూరు పోలీస్ స్టేషన్లలో కూడా అంబటి రాంబాబు, జోగి రమేష్‌లపై కేసులు నమోదైనట్లు ఆయన వెల్లడించారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**రేపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులను తగ్గించడం వలన మౌలిక సదుపాయాలు,పౌష్టికాహారం,ఉద్యోగుల జీతాలు తదితర అంశాలపై ఆర్థిక సమస్యల ప్రభావం ఏర్పడుతున్నదని సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం రేపల్లె పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని దేశ వ్యాప్తంగా బడ్జెట్ పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు .సిడిపిఓ ఎం.సుచిత్రకు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ఉద్యోగులకు భద్రత కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని ఆయన కోరారు.కనీస వేతనాలు, పెన్షన్,పిఎఫ్, ఇఎస్ఐ,సామాజిక భద్రత సౌకర్యాలు అమలు చేయాలని మణిలాల్ డిమాండ్ చేశారు.అంగన్ వాడీలకు రూ.26 వేలు కనీస వేతనం,రూ.10 వేలు పెన్షన్ చెల్లించేలా చర్యలు తీసుకోవాల న్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలన్నారు.ఐసిడిఎస్ విభాగాన్ని ప్రైవేటీకరించ రాదన్నారు.ఎఫ్ఆర్ఎస్ పేరుతో అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లను వేధించరాదన్నారు. ఐసిడిఎస్‌కు సంబంధంలేని అదనపు పనులైన పెన్షన్ పంపిణీ, ఇతర పనులను అప్పగించరాదని మణిలాల్ తెలిపారు.ఈ నెల 12వ తేదీ జరిగే సమ్మెను అంగన్‌వాడీ ఉద్యోగులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు కె.రత్నకుమారి,కార్యదర్శి టి.నిర్మల జ్యోతి,కోశాధికారి ఎన్.కృష్ణకుమారి, హేమలత, డి.జ్యోతి,జయప్రద,రజని,శ్రీలత,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## చేనేతవస్త్ర తయారీలో చెరుకుపల్లికి ప్రత్యేక గుర్తింపు



**చెరుకుపల్లి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా చెరుకుపల్లి గ్రామానికి చెందిన సాంప్రదాయ వస్త్రం అయిన చెరుకుపల్లి షర్టింగ్ (అరుంబాక చెక్ అంగడి షర్టింగ్) కు భౌగోళిక సూచిక (జీఐ) గుర్తింపు నమోదు సాధించేందుకు అవసరమైన సమాచారం సేకరణ కోసం బుధవారం ఉదయం విస్తృత స్థాయిలో క్షేత్రస్థాయి అధ్యయనం (ఫీల్డ్ స్టడీ) నిర్వహించబడి.ఫీల్డ్ స్టడీని రిసాల్యూట్ ఐపీ సర్వీసెస్ హైదరాబాద్ కు చెందిన కన్సల్టెంట్ శ్రీ పి. శాంతి సాగర్ రావు అధ్యక్షత వహించగా జీఐ నిపుణులు శ్రీ సుభజిత్ సాహా, సీఈఓ – రిసాల్యూట్ ఐపీ సర్వీసెస్ వారి మార్గదర్శకత్వంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూసాంప్రదాయ చెరుకుపల్లి షర్టింగ్‌కు సంబంధించిన చరిత్ర, సంప్రదాయ నెయ్యడం విధానాలు, ప్రత్యేక లక్షణాలు, తయారీ ప్రక్రియలు, అలాగే సామాజిక–ఆర్థిక ప్రాధాన్యత వంటి అంశాలను సమగ్రంగా లిఖితపూర్వకంగా డాక్యుమెంటేషన్ చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.ఈ జీఐ నమోదు ప్రక్రియ ద్వారా చెరుకుపల్లి షర్టింగ్‌కు ప్రత్యేక గుర్తింపు కల్పించడం, చట్టబద్ధమైన రక్షణ పొందడం, అలాగే స్థానిక నేసే వారికి స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారులు, వెంకట్రావు, ఏడిఓ మరియుసహాయ సంచాలకులు రఘునంద ,హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ ,బాపట్ల కార్యాలయ ప్రతినిధులు, సంఘం సభ్యులు పాల్గొని తమ సంప్రదాయ నెయ్యడం కళకు సంబంధించిన చారిత్రక ఆధారాలు, సాంకేతిక వివరాలు మరియు తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ జ్ఞానాన్ని కార్యక్రమం ద్వారా వివరించారు. ఫీల్డ్ స్టడీ ద్వారా సేకరించిన సమాచారాన్ని సంబంధిత శాఖలు మరియు నేసే వారి సంఘంతో పూర్తిగా ధృవీకరించిన అనంతరం, చెరుకుపల్లి షర్టింగ్‌కు సంబంధించిన భౌగోళిక సూచిక (జీఐ) నమోదు దరఖాస్తును త్వరలో ఆన్‌లైన్ ద్వారా అధికారికంగా దాఖలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సాంప్రదాయ చేనేత వారసత్వ పరిరక్షణకు, స్వదేశీ కళలకు మేధోసంపత్తి హక్కుల రక్షణకు, అలాగే నెయ్యేవారి సముదాయాలకు మెరుగైన ఆర్థిక భవిష్యత్తు కల్పించేందుకు దోహదపడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆప్కో డైరెక్టర్, ఆరుంబాక చేనేత సహకార సంఘం అధ్యక్షులు దివి రాంబాబు, సొసైటీ సభ్యులు నేత కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## నాటికల పోటీలో ఉన్నతపాఠశాల విద్యార్థుల ప్రతిభ

**భట్టిప్రోలు(రేపల్లె),ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** భట్టి ప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన్ బాల మహోత్సవంలో వివిధ రంగాలలో స్థానాన్ని డి.యామినీలత పొంది సిల్వర్ మెడల్‌తో పాటు సర్టిఫికెట్,రూ.750 నగదు అందుకున్నారు.క్లే మౌల్డింగ్ అనే అంశంలో జూనియర్ విభాగంలో



నిర్వహించిన నాటికల పోటీలో ప్రతిభ చాటారు.సీనియర్ నాటికల పోటీలలో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించారు.సక్రమంగా సెల్ ఫోన్ వినియోగం అనే నాటికలో యామినీ లత,ప్రణీతసాయి, తిరుపతమ్మ, దయానా,మహాలక్ష్మిలు అభినయించారు.నాటిక రచనా బాధ్యతలను చన్న వెంకట ఉమామహేశ్వరరావు నిర్వహించగా డి.లక్ష్మీపార్వతి సహకారం అందించారు.ఐపిఎస్ కృష్ణతేజ చేతుల మీదుగా జ్ఞాపిక సర్టిఫికెట్స్,రూ.1000 నగదు బహుమతి అందుకున్నారు.సీనియర్ తెలుగు వక్తృత్వంలో ద్వితీయ త్రినాథ్ తృతీయ స్థానాన్ని సాధించాడు. సర్టిఫికెట్,బ్రాంజ్ మెడల్, రూ.500 నగదు బహుమతి అందుకున్నాడు.ఈ సందర్భంగా విజేతలను మంగళవారం టిఎంరావు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చందులూరి రామకోటేశ్వరరావు,ప్రధానోపాధ్యాయురాలు వి.కోటేశ్వరమ్మ, ఎస్ఎంసి ఛైర్మన్ సుగుణకుమారి, లక్ష్మీపార్వతి, బెల్లంకొండ శ్రీనివాసరావు, సత్యరత్న ,చేబ్రోలు శ్రీనివాసరావు ,అనూల హక్,రమ్య,మురళీధర్,దీప్తి తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందుతున్నాయని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ దావులూరి వెంకట లలితకుమారి అన్నారు. భట్టిప్రోలు పిహెచ్‌సిలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ వైద్య రంగం అభివృద్ధి చెందుతున్నదన్నారు. ప్రజలు ఆరోగ్య ప్రమాణాలను పరిరక్షించుకోవాల్సిన



బాధ్యత ఎంతైనా ఉందన్నారు.2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వైద్యరంగం ఖర్చులను పరిశీలించి తీర్మానం ద్వారా ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్.వెంకటరమణ,తహశీల్దార్ ఎం.శ్రీనివాస రావు,జడ్పీటీసి తిరువీధుల ఉదయభాస్కరి, భట్టిప్రోలు సర్పంచ్ డి.రవికిరణ్మయి, వైద్యశాల సిహెచ్ఓ మంగరాజు,సూరేపల్లి సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి, డాక్టర్ మొహాసిన తాజ్,బి.శ్రీనివాసరావు,పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరగా పూర్తి చేయాలి

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : యునైటెడ్ ఫ్యామిలీ సర్వే, సిటిజన్ ఈకేవైసీ సర్వేలను త్వరగా పూర్తి చేయాలని తహసిల్దార్ క్షమారాణి, ఎంపీడీవో రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో ఝాన్సీ రాణి సర్వే చేయాల్సిన సిబ్బందిని ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరగా పూర్తిచేయాలనే అంశంపై విఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే2025కు శ్రీకారం చుట్టిందన్నారు. మండలంలో ఈ సర్వే నత్తనడకన సాగటంతో సర్వే చేయాల్సిన సిబ్బందిపై ఎంపీడీవో, తహసిల్దారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ ఏడాది జనవరి 12వ తేదీ నాటికి ఈ సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. సచివాలయాల సిబ్బంది తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సమగ్ర వివరాలు సేకరించాలని వివరించారు. వీటిని యూఎఫ్ఎస్ ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేసి ఈకేవైసీ చేయాలని చెప్పారు. ప్రతి కుటుంబంలో ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, ఇతర వివరాలను సేకరించి, ఆధార్, మొబైల్ నెంబరు, కుటుంబ ఆదాయం, స్థిరాస్తుల వివరాలను యాప్‌లో పొందుపర్చాలని సూచించారు. సర్వే ద్వారా సేకరించిన వివరాల ఆధారంగా ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులను ప్రభుత్వం జారీ చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి చేయాలని సచివాలయాల ఉద్యోగులను ఆదేశించారు. ఈ సర్వేతో ప్రభుత్వ పథకాలు అర్హులకు మాత్రమే అందుతాయని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలు అన్నింటికీ ఈ డేటాని ఇక నుండి ఆధారంగా తీసుకోనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలకు రూ.కోటి 15 లక్షల చెక్కుల పంపిణీ

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** సకాలంలో డ్వాక్రా మహిళలు రుణాలను తిరిగి చెల్లిస్తే వడ్డీలేని రుణాలను పొందవచ్చని ఎస్‌బిఐ రీజినల్ మేనేజరు వి.వి.జగదీష్‌కుమార్ చెప్పారు. చెందాలన్నారు .ప్రతి గ్రూపుకు రూ.20 లక్షల రుణాలనిచ్చేందుకు ఎస్‌బిఐ సిద్ధంగా ఉందని చెప్పారు. రూ.10 లక్షలు చాలనుకుంటే అవసరమైన సమ యాలలో రూ.30 లక్షల మేర రుణాన్ని పొందే



భట్టి ప్రోలు స్టేట్ బ్యాంకులో ఆరు డ్వాక్రా గ్రూపుల మహిళలకు రూ.కోటి 15 లక్షల రుణాలను చెక్కుల రూపం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ కుమార్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు రూ.10 లక్షల వరకు పొందిన రుణాలకుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డీ రాయితీ కల్పిస్తున్నాయని తెలిపారు. ఇటువంటి రుణాలను సద్వినియోగం చేసుకోవాలనిఆయన కోరారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి వెసులుబాటు కల్పిస్తామని జగదీష్ కుమార్ స్పష్టంచేశారు.భట్టిప్రోలు భారతీయ స్టేట్ బ్యాంకు మేనేజరు ధన్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ ధరణి, గాంధీ, అరవింద, వైష్ణవి, బిస్మిల్లా, శ్రీ సాయిరామ గ్రూపులకు రూ.20 లక్షల వంతున రుణాల చెక్కులను పంపిణీ చేసామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, సిసిలు, బ్యాంకు సిబ్బంది, డ్వాక్రా మహిళలు,డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు మేలు చేయని లేబర్ కోడ్‌ను రద్దుచేయాలి : సిఐటీయు డిమాండ్

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):** కార్మికులకి మేలుచేయని లేబర్ కోడ్ లను రద్దుచేయాలని సిఐటీయు నాయకులు కె.బాబూ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని చెంచుపేట లోగల ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దీర్ఘకాలంగా కార్మికులు,లేక కార్మికసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూఉంటే,అందుకు భిన్నంగా లేబర్ కోడ్స్ పేరుతో ప్రభుత్వం చేసింది యేమిటంటే,ప్రతి చట్టానికి పీఠికలో అప్లికేబిలిటీ,బార్ ,సెయిలింగ్, కవరేజ్,ఎలిజిబిలిటీ, లిమిటేషన్స్ దీని వలన కొన్ని చట్టాలు కొన్ని సంస్థలకు వర్తించే.అవకాశం లేదని అందులో పనిచేసే కార్మికులకు ఆచట్టం వర్తించే అవకాశం లేదని,రెండవది చట్టం సంస్థకు వర్తించదని,ఆ సంస్థలో కొంతమంది కార్మికులకు ఆచట్టం



వర్తించదు, మూడవది కార్మికుల వేతనాల ను బట్టి కొన్ని చట్టాలు కొంతమందికి వర్తింపవు,దీనివల్ల కార్మికులు తీవ్రమైన గందరగోళం నెలకొని అశాంతికి గురి చెందు తున్నారని,ఆర్థిక వ్యత్యా సములు వుంటున్నదని. దీనిని సరిచేయాలని సంఖ్యతో సంబంధం లేకుండా కార్మికుల గరిష్ఠ,కనిష్ఠ వేతనాలతో ముడిబెట్టకుండా ప్రతిచట్టం,ప్రతి కార్మికునికి వర్తించే విధంగా చట్టాలను మార్పు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నారన్నారు. నాల్గవది కార్మిక శాఖకు పూర్తి స్వేచ్ఛ వుండాలని, తనిఖీలు చేయుటకు,చట్టాలను ఉల్లంఘించినా యాజమాన్యంపై చర్యలు వుండాలని,రాజకీయజోక్యం అధికారులుపై వుండకూడదని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కార్మికశాఖలో కీలకమైన అధికారుల పోస్టులు దీర్ఘ కాలం ఖాళీగా ఉన్నాయని వాటిని పూరించమని,కార్మికశాఖకు సొంత భవనాలు నిర్మించాలని,కార్మికశాఖ కార్యాలయంలు అందు బాటులో వుండాలని, లేబర్ కోర్టులకు సొంత భవనాలు నిర్మించాలని,ప్రెసిడింగ్ ఆఫీసర్లు,లేక లేబర్ కోర్టు జడ్జి పోస్టులు పూరించాలని,లేబర్ కోర్టులలో వేలకేసులు పెండింగ్లో వున్నాయని, త్వరితగతిన వాటిని క్లియర్ చేయాలని కార్మిక సంఘాలు కోరుతూ వచ్చాయి. వీటిలో ఒక్కఅంశం కూడా పట్టించుకో కుండా,కార్మికుల కోసం లేబర్ కోడ్ లు తెచ్చామని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నదని,కొన్ని రాజకీయ పార్టీలు అదే విధంగా ప్రచారం చేస్తున్నారని, కార్మికశాఖకూడా తగుదు నమ్మ అంటూ లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు మేలు జరుగుతుందని ప్రచారం చేస్తున్నారని,దీనిని ఖండిస్తున్నా మన్నారు.

## బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన పెంపొందించాలి

**వేమూరు ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త) :** చిన్న వయస్సులో గర్భం దాల్చడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్రాఫ్ట్ ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మీప్రసన్న తెలియజేశారు. మంగళవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు జరిగింది.




ఈ సందర్భంగా ఏర్పాటైన సదస్సులో క్రాఫ్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ బాల్య వివాహాల కారణంగా తక్కువ వయస్సులో గర్భం దాల్చడం వల్ల ఎదుర్కొనే సమస్యల గురించి యువతీ, యువకులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మస్తాన్‌వలి, పుల్ సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రత్నకుమారి, సూపర్‌వైజర్ పున్నారావు, శ్రీనివాసరావు, క్రాఫ్ట్ కో ఆర్డినేటర్లు సుధా, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**వేమూరు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :** నియోజకవర్గ గ్రామాల్లో ఎంజీఎన్ఆర్జీఎస్ ప్రభుత్వానిధులతో చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులు త్వరితం పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే



నక్కా ఆనందబాబు సూచించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, డిఇలు, ఏఈ, ఏపీఓలతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనులు వేగవంతం చేసే విధానంపై అధికారులకు పలు సూచనలు అందజేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

**నిజాంపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం చేయటం వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఎట చుక్కా విజయరాజు అన్నారు. మంగళవారం మండలంలోని ప్రజులో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం , పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగమన్నారు. రసాయనిక ఎరువుల వాడకంవల్ల భూమి లోపల పొరల్లో ఉండి పంటలకు మేలు చేసే వానపాములు, సూక్ష్మజీవులు నశిస్తాయన్నారు. సేంద్రియ, సహజసిద్ధమైన జీవన ఎరువుల వాడకం వల్ల ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మండల కోఆర్డినేటర్ ఏమినేడి శివకుమారి, వై సుమలత, వివిఎ సౌందర్య, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించాలి: తహాశీల్దార్

**కొల్లిపర, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గ్రీవెన్స్ కార్యక్రమంలో అందే ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాల్సి ఉందని కొల్లిపర మండల తహాశీల్దార్ సిద్ధార్ధ చెప్పారు. మంగళవారం మండల తహాశీల్దార్ కార్యాలయంలో విఆర్‌వోలు,విలేజీ సర్వేయర్ల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహాశీల్దార్ సిద్ధార్ధ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల ప్రజల నుంచి ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తపడాలన్నారు.ప్రజలకు అందుబాటులో విఆర్‌వోలు,విలేజీ సర్వేయర్లు ఉండాలని ఆదేశించారు.దరఖాస్తుదారులను సచివాలయాల చుట్టూ తిప్పకుండా సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహాశీల్దార్ రాజేష్,ఆర్ఐ వంశీకృష్ణ,మండల సర్వేయర్ హారికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను అభినందించిన ఎస్ఐ

**కొల్లూరు, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :** మహారాష్ట్రలో జరిగిన ఏరో స్కేటింగ్ బాల్ నేషనల్ స్థాయి టోర్నమెంట్‌లో బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామంలోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన గరికా రిత్విక్, మునిపల్లి పునీత్‌లు పతకాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ నవీన్‌పాల్, ప్రిన్సిపాల్ అనితకుమారి, రాజన్‌లు తెలిపారు. మంగళవారం ఫోర్ ఫ్రంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కొల్లూరు ఎస్సై పి.కోటేశ్వరరావు ఆ ఇరువురు విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిపరచే విధంగా విద్యార్థులకు తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు సహకరిస్తే వారు మంచి స్థాయికి ఎదుగుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనితకుమారి, రాజన్, మాస్టర్ రాకేష్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## నిందితుని అరెస్టు

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి3,ప్రభాతవార్త:**

జిడిసీసీ బ్యాంక్ నల్లపాడు బ్రాంచ్ నిధుల దుర్వినియోగం కేసులో మరో నిందితుడిని గుంటూరు జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు,సిసిఎస్ డీఎస్పీ బి.వి. మధుసూదనరావు ఆధ్వర్యంలో, నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన నిధుల దుర్వినియోగం కేసులో మరో (ఎనిమిదవ) నిందితుడిని అరెస్ట్ చేశారు.నల్లపాడు పోలీస్ స్టేషన్ నందు 28.11.2025 తేదీన నమోదైన కేసులో ముద్దాయి అయిన పీటా వెంకటేశ్వరావును మంగళవారం గుంటూరు పట్టణంలోని బ్రాడీపేట ప్రాంతంలో ఉన్న జిడిసీసీ బ్యాంక్ సమీపంలో అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.నల్లపాడు జిడిసీసీ బ్యాంక్‌లో అప్పట్లో మేనేజర్‌గా పనిచేసిన దేవరకొండ అరుణ కుమారి, అప్పటి సీఈఓ తొర్లికొండ కృష్ణవేణి, బ్యాంక్ ఛైర్‌పర్సన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు లాల్పురం రాము కమిటీ సభ్యులు యర్రంశెట్టి ఈశ్వర్ ప్రసాద్, నల్లపాటి రామయ్య, కోటా హరిబాబు, వట్టికొండ కోటేశ్వరమ్మ, దూమావత్ గోవింద నాయక్, వేలిసెల ఏడుకొండలు, కూనిసెట్టి శివ నవీన్, పీటా వెంకటేశ్వరావు తదితరులు కలిసి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని వీరు జీడీసీసీ బ్యాంక్ నియమ,నిబంధనలు కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాల వల్ల బ్యాంక్‌కు భారీ ఆర్థిక నష్టం జరిగినట్లు నిర్ధారణ అయింది.

ఈ అవకతవకలపై గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజినల్ కోఆపరేటివ్ సొసైటీ, తెనాలి వారు విచారణ చేపట్టి, అనంతరం డివిజినల్ కోఆపరేటివ్ అధికారి కె. శీనా రెడ్డి ఫిర్యాదు చేయడంతో, నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది.ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీసీఎస్ డీఎస్పీ బి.వి. మధుసూదనరావు కి అప్పగించగా, ఆయన బృందం అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, ఏ-8 నిందితుడు పీటా వెంకటేశ్వరావు పాత్ర ఉన్నట్లు నిర్ధారించారు. తదనంతరం నిందితుని కదలికలపై నిఘా ఉంచి, గుంటూరు పట్టణంలో అరెస్ట్ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల న్యాయస్థాన కస్టడీకి ఆదేశించారు.ఈ కేసులో ఇంకా కొంతమంది నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని సీసీఎస్ డీఎస్పీ బి.వి. మధుసూదనరావు తెలిపారు.గుంటూరు జిల్లా పోలీసులు ప్రజల ఆర్థిక రక్షణకై కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు

## ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి : ఎంపిడివో విజయలక్ష్మి

**కొల్లిపర, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** ప్రజలకు ఉత్తమ సేవలు అందించాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందని కొల్లిపర మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి చెప్పారు. మంగళవారం మండలంలోని మున్నంగి సచివాలయాలను డిప్యూటీ ఎంపిడివో దానయ్యతో కలిసి తనిఖీలు నిర్వహించారు.రికార్డులను పరిశీలించారు.సచివాలయ సిబ్బందికి అవసరమైన సలహాలు,సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడివో విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సచివాలయాల సిబ్బంది విధులను నిర్వహించాలని ఆమె ఆదేశించారు.విధి నిర్వహణలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.



# పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేత

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకత పాటిస్తూ ఇది మంచి ప్రభుత్వమని మెప్పుపొందుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోనే పెద్ద ఎత్తున పెన్షన్లను అందజేస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. సామాజిక పెన్షన్ తీసుకొంటూ కుటుంబంలోని వ్యక్తి



మరణిస్తే, ఆ పించన్‌ను మళ్ళీ భార్యకు అందిస్తున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గత వైకాపా ప్రభుత్వం నియోజకవర్గంలో వేల మందికి సంబంధించిన పెన్షన్లను తొలగించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైనవారికి మళ్ళీ ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దివాళా తీసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రజల అభీష్టం మేరకు సుపరిపాలన అందిస్తున్న ఘనత కూటమిదే నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, బొప్పన బాపనయ్య తదితరులున్నారు.

# నేడు గుంటూరుకు మాజీ సీఎం జగన్ రాక

వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు గుంటూరు నాగరానికి వస్తున్నట్లు ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు ఈ



సందర్భంగా బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలంలోని ఏటుకూరు బైపాస్ వద్దనున్న ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి పార్టీ కార్యాలయం మీదుగా ఉదయం 9 గంటలకు గుంటూరు సిద్ధార్థ నగర్ రెండవ లైన్లో గల మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శిం చేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. ఇటీవల టిడిపి గుండాలు అంబటి రాంబాబు ఇంటిని ధ్వంసం చేసి, నానా బూతులు తిడుతూ, దాడి చేసి బీభత్సం సృష్టించిన సంగతి పాఠకులకు విదితమే అన్నారు. టీటీడీ లడ్డు అంశంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కొణిదల పవన్ కళ్యాణ్ నీచ రాజకీయాలు చేస్తున్నారని, సనాతన ధర్మం పేరుతో అపచారం చేసి భక్తుల్లో ఆందోళనలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతువుల కొవ్వు టీటీడీ ప్రసాదంలో కలవలేదని స్పష్టంగా సిబిఐ తేల్చినా కూడా కూటమినేతలకు సిగ్గు రావడంలేదని మండిపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చెంపలు వేసుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని, అలిపిరి మెట్లు కడిగినంత మాత్రాన వారికి ప్రాయశ్చిత్తం కాదని వ్యాఖ్యానించారు. టిడిపి, జనసేన నేతలు ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకొని టీటీడీ ప్రతిష్టతను తగ్గించే నీచ రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శలు గుప్పించారు. అంబటి కుటుంబానికి వైసిపి నేతలు, కార్యకర్తలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి నేడు గుంటూరు రానున్న సందర్భంగా నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆడపిల్లల విద్యాభివృద్ధి దిశగా కీలక అడుగు : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ముస్లీం ఆడ పిల్లల విద్యాభివృద్ధి దిశగా కీలక అడుగు పడిందని, ఇది ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక జడవల్లి అడ్డరోడ్డు సమీపంలో మదరసా హాస్టల్‌ను



ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం ముస్లీం సమాజం విద్యారంగంలో వెనుకబడిందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువుల విషయంలో వెనుకబాటు తనం గణాంకాల ద్వారా స్పష్టమవు తుందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఐదు జిల్లాల నుంచి బాలికలను తీసుకువచ్చి మతపరమైన విద్యతోపాటు ఆధునిక విద్యను అందించే విధంగా ఈ విద్యాసంస్థను ఏర్పాటు చేయడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. రూ.8కోట్ల వ్యయంతో మూడెకరాల ఇస్తీర్ణంలో మదర్సా భవనాలు, హాస్టల్ సౌకర్యాలు, మసీదు నిర్మాణం పూర్తి కావడం ఆనందదాయమన్నారు. ముస్లీం సమాజంలో ముఖ్యంగా ఆడపిల్లల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఈ విద్యా సంస్థ ఒక ఆదర్శప్రాయమైన ప్రయత్నమన్నారు. ఖురాన్ విద్యతో పాటు ఆధునిక విద్య అందించడం వల్ల పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. దాతల సహకారంతో ఈ నిర్మాణాలు పర్తి చేయడం ప్రశంసనీయమన్నారు. రంజాన్ మాసం నుంచి మగపిల్లల కోసం కూడా ఇదే తరహా విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా పేద విద్యార్థులకు కూడా విద్య అందించాలనే ట్రస్ట్ సంకల్పం గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మగ్బుల్‌బేగ్, షేక్ బాబ్జి, ఫైజుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాది రివర్స్ డ్రామా రాజకీయాలు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు వెస్ట్, జనవరి 3,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు వ్యాఖ్యల వెనుక వైసీపీ కుట్ర ఉన్నదని, పథకం ప్రకారం శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, రివర్స్ డ్రామాలకు పాల్పడుతున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా అంబటి



రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు, అనంతర పరిణామాల పై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘాటుగా స్పందించారు.

**తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారంపై స్పందన**

తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, వారం రోజుల్లో అన్ని విషయాలు స్పష్టంగా బయటకు వస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై త్వరలోనే పూర్తి వాస్తవాలు బయటపడతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రెండు రోజుల్లో బూజు పట్టిన లడ్డు మీ పాలనను గుర్తు చేస్తోంది. మీ హయాంలో లడ్డు ఎలా ఉందో, మా హయాంలో ఎలా ఉందో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని గళ్ళా మాధవి తేల్చిచెప్పారు.

**అంబటి మాట మార్చడం హాస్యాస్పదం**

సీఎం చంద్రబాబు నాయుడును దూషించి, ఆ తరువాత "నేను అనలేదు, స్పర్ ఆఫ్ ద మూమెంట్‌లో వచ్చాయి" అంటూ అంబటి మాట మార్చడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే విమర్శించారు. కార్యకర్తలను నేను రెచ్చగొట్టానని చెబుతున్నారు.. దానికి ఆధారాలు ఎక్కడ ఉన్నాయి? నేను దాడి చేయాలనుకుంటే మీరు టీడీపీ కార్యాలయంపై చేసినట్టు చేయించలేనా?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిలదీశారు.

**మహిళల అంశంలో వైసీపీ ద్వంద్వ వైఖరి**

పెమ్మసాని చంద్రశేఖర్ గారి భార్యను రాజకీయాల్లోకి లాగడం ఎందుకని ప్రశ్నించారు. ఈ ఘటనకు ఆమెకు ఏం సంబంధం? ఆమె ఎందుకు సమాధానం చెప్పాలి?" అని ఎమ్మెల్యే గళ్ళా గట్టిగా ప్రశ్నించారు. మహిళలపై దాడి గురించి మాట్లాడుతున్న అంబటి కుమార్తె.. తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త పై అంబటి కార్యాలయం వద్ద దాడి జరిగినప్పుడు తండ్రిని ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. మీ నాన్న పవన్ కళ్యాణ్ గారి గురించి అవమానకరంగా మాట్లాడినప్పుడు కులం గుర్తుకు రాలేదా? ఇప్పుడు మాత్రం కులాన్ని ఎందుకు వాడుకుంటున్నారు?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశ్నించారు. మేము మాట్లాడితే రెచ్చగొట్టినట్టా? మీరు మాట్లాడితే ప్రశ్నించడమా?" అంటూ వైసీపీ నేతల ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు.

**జక్కంపూడి రాజా చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ**

తాము అధికారంలోకి వచ్చాక జుట్టు పట్టుకుని బయటకు లాగుతామని మాట్లాడుతున్నారు. గుంటూరు పశ్చిమలో మేము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనా?" అని ఘాటుగా స్పందించారు.

**అసెంబ్లీలో తేల్చుకుందాం..**

వైసీపీ ఎమ్మెల్యేలకు దమ్ముంటే ఈ నెల 11న మీ 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రండి. అక్కడే అన్ని అంశాలు తేల్చుకుందాం. 2029 వరకు ఎందుకు వేచి చూడాలి?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్ విసిరారు. మా ఎంపీని, నన్ను డమ్మీలు అన్నా భరించాం. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రిని దూషిస్తే క్షమాపణ అడగడంలో తప్పేముంది?" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గత రెండు రోజుల పరిణామాలన్నీ వైసీపీ ఆడుతున్న రివర్స్ డ్రామా రాజకీయాలేనని గళ్ళా మాధవి మండిపడ్డారు. ఒకవైపు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, మరోవైపు బాధితులమని నటించడం వైసీపీకి అలవాటేనని విమర్శించారు. మీరు 11 సీట్లకే ఎందుకు పరిమితమయ్యారో ప్రజలకు తెలుసు. మేము చీపుర్లు తీసుకుని వచ్చాం.. రాడ్లు కాదు. మా ఇంటి ఆడవాళ్లను తిడితే కోపం రాదా?" అని ఎమ్మెల్యే గళ్ళా ప్రశ్నించారు. తమ మహిళా కార్యకర్తపై దాడి మొదలుపెట్టింది వైసీపీనేనని, తాము చేసింది కేవలం నిరసన మాత్రమేనని స్పష్టం చేశారు.

**సీఎం స్థాయిని తాకితే ఊరుకోం**

మమ్మల్ని డమ్మీలు అన్నా స్పందించలేదు. మాపై ఎన్ని విమర్శలు చేసినా భరించాం. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిని తాకితే మాత్రం చూస్తూ ఊరుకోం" అని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

**వైసీపీ సోషల్ మీడియాపై విమర్శలు**

గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైనవాళ్లతో వైసీపీ సోషల్ మీడియా నడుస్తోందని, కొందరు నేతలు నన్ను జుట్టు పట్టుకుని తీసుకొస్తామని మాట్లాడుతున్నారు. ఇలాంటి వ్యాఖ్యలను మీరు సమర్థిస్తారా?" అని అంబటి రాంబాబు కుమార్తెను ప్రశ్నించారు. అభివృద్ధికే మా సమయం మాకు కక్షా రాజకీయాలకు టైమ్ లేదు. మా సమయం మొత్తం గుంటూరు అభివృద్ధికే కేటాయిస్తున్నాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఆక్రమణలు తక్షణమే తొలగించాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించినా...కాలువలపై వ్యాపారాలు చేసినా....స్మశానాలను ఆక్రమించు



కొని వినియోగించుకున్నా....చూస్తూ ఊరుకో బోమని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు హెచ్చరించారు. పురపాలక సంఘ పరిధిలోని 24,25వార్డుల్లో ఆయన మంగళవారం పర్యటించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. విశ్వబ్రాహ్మణ స్మశానవాటిక ఆక్రమణలకు గురైనట్లు గుర్తించారు. తక్షణమే అక్కడి ఆక్రమణలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. స్మశానవాటిక వద్ద పెరిగిన చెట్లను, ముళ్ళపొదలను తొలగించి ఆ ప్రాంతంలో పారిశుధ్య పనులు చేయాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.పోతురాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరాల పైరులో సస్యరక్షణా చర్యలు చేపట్టాలి

## -మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీకాంత్

పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: అపరాల పైరులో అక్కడక్కడా బూడిద తెగులు కనిపిస్తుందని, దీని నివారణకు రైతులు సస్యరక్షణా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ



విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ కోరారు. మండల పరిధిలోని దొప్పలపూడి, మన్నవ గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అపరాల పైర్లు 40రోజుల దశలో ఉన్నాయన్నారు. బూడిద తెగులు నివారణకు ట్రైడిమార్ఫ్ ఎకరాకు 200మి.లీ., మాంకోజెబ్ 500గ్రాములు ఎకరాకు ఒక లీటరు నీటిలో పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పైరులో రెండవ దఫా ఎరువుల యాజమాన్యము గురించి వివరించారు. రైతులు నత్రజని ఎరువులు వినియోగం మోతాదు మించి వాడరాదని, దీని ద్వారా భూసారం దెబ్బతింటుందన్నారు. ప్రస్తుతం ఈ పంట నమోదులో రైతులు పాల్గొని తమ పంటలను వ్యవసాయశాఖ సిబ్బందితో నమోదు చేయించుకొని ఈకెవైసి తప్పనిసరిగా వేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కె.పవన్‌కుమార్, ఎంపిఈఓ సింహాద్రి సురేష్‌బాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పెద్దల పండగకు ఏర్పాట్లు పూర్తి

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** షబేబరాత్(పెద్దల పండుగ) సందర్భంగా పట్టణంలోని ముస్లీం స్మశానవాటికల్లో ప్రార్ధనలు చేసుకొనేందుకు వీలుగా ఆయా చోట్ల ప్రత్యేక మౌళిక వసతులు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ముస్లీం నాయకులు మంగళవారం పర్యవేక్షించారు. పిచ్చిమొక్కలు తొలగించడం, పరిసరాలలో శానిటేషన్ పనులను చేపట్టారు. ముస్లీం మైనార్టీలు రాత్రంగా జాగారం ఉండి ప్రత్యేక దువా చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా దానధర్మాలు వంటి కార్యక్రమాలు చేపడతారన్నారు. అందుకు వీలుగా ప్రార్ధనలు నిర్వహించేందుకు వీలుగా అక్కడి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాబ్జి తదితరులున్నారు.



# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు.



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలుకు పూనుకోవడం రా ష్ట్రంలో ఓటు వేసి గెలపించిన ప్రజల కన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి మోడి మెప్పుకోసం ఎక్కువగా ప్రాకులాడుతున్నారన్నారు. కేంద్రం ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు ఆధునిక బానిసలుగా మారతారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేయాలని చూడడం సరైంది కాదన్నారు. అలా చేస్తే తగిన గుణపాఠం ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మిక వర్గం, రైతు వర్గం పాల్గొని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు, ప్రభుదాసు, ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి సీఎం సహాయనిధి దోహదం

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** పేదల కార్పోరేట్ వైద్య సేవలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా



ముఖ్యమంత్రి సహాయనిధికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించి పేదలకు బాసటగా నిలుస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. అనారోగ్యంత బాధపడుతూ చికిత్స చేయించుకున్న నందూరు గ్రామానికి చెందిన బుడ్డా పద్మావతికి రూ.18,295, బ్రాహ్మణకోడూరు గ్రామానికి చెందిన కేసాని అంజలీదేవికి రూ.41,112,ములుకుదురు గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వరమ్మకు రూ.61,058 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణచౌదరి, బొప్పన బాపనయ్య, ఆరె వరప్రసాద్, చెన్నుపాటి భాస్కర్ తదితరులున్నారు.

# అంబటి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదం : షేక్ బాజిసాహెబ్

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయడనాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. వైకాపాలో శాంతి భద్రతలు క్షీణించి నోటికి ఏదొస్తే అది మాట్లాడి మీ అన్న అంబటి రాంబాబు రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చుపెడుతున్నాడన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి హుందాగా వ్యవహరించాల్సిన అంబటి రాంబాబు నోటికొచ్చినట్లు టిడిపి నాయకులపై పోట్లాడడం సిగ్గుచేటన్నారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అలాంటి వ్యక్తిపై అంబటి నోరుపారేసుకోవడం తన విలువలను తగ్గించుకోవడమేనన్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి అల్లర్లు సృష్టించేందుకు అంబటి రాంబాబు, జోగి రమేష్‌లు ప్రయత్నిస్తున్నారన్నారు. గత ఐదేళ్ళలో గుర్తుకు రాని న్యాయం, చట్టం, పోలీసులు ఇప్పుడు గుర్తుకొస్తున్నారా..?అని ప్రశ్నించారు. ఇకనైనా బుద్ది తెచ్చుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇదే విధంగా వైకాపా నాయకులు వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ఆ సీట్లు కూడా దక్కే పరిస్థితి ఉండదని జోస్యం చెప్పారు.

# అలేఖ్యను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి

**పొన్నూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన పవర్ లిఫ్టర్ అలేఖ్యను మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ అభినందించారు. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పతకాలు సాధించిన



మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామానికి చెందిన తీండ్ర అలేఖ్యను అభినందించారు. అలేఖ్య 63కిలోల కేటగిరిలో రెండు బంగారు పతకాలు సాధించినట్లు చెప్పారు. బాలికను అభినందించిన రావి కొంత ఆర్ధిక సహాయాన్ని అందించి బాలిక రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సేవ సేతు కార్యక్రమాల పై అంగన్‌వాడీలకు అవగాహన

కొల్లూరు, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు సేవా సేతు కార్యక్రమంను అమలు చేయనున్నట్లు సిడిపిఓ లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో అమృతలూరు ప్రాజెక్టు అంగన్‌వాడీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ సేవ సేతు కార్యక్రమంలో అంగన్‌వాడీ



కేంద్రాలకు మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు దాతలు నుండి సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజల నుండి ప్రజాప్రతినిధుల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు కావలసిన మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు దాతల నుండి సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజల నుండి ప్రజాప్రతినిధుల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు కావలసిన మౌలిక సదుపాయాలను వివరించి సేవ సేతు కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. కే బాల్య వివాహాల సమాచారాన్ని అధికారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, అమృతవాణి, నాంచారమ్మ, శకుంతల, సంపూర్ణ, సునీత, రజనీ, ఫజరున్నీసా, ఐదు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, బిబిసి యోగా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో గార్బేజ్ ట్రాన్స్ఫర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : నగర కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో గార్బేజి ట్రాన్స్ఫర్ (జిటిఎస్) నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఏటుకూరు రోడ్డు లోని జి టి ఎస్ ప్రాంతం, ఎంఆర్ఎఫ్ సెంటర్, పొన్నూరు రోడ్ లోని వీధి కుక్కల నియంత్రణ కేంద్రం, బుడంపాడు చెరువులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సేకరించిన వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడానికి జిటిఎస్‌లు ఎంతో కీలకమని, అటువంటి వాటి నిర్మాణాలు వేగవంతంగా జరిగేందుకు అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. జి టి ఎస్ లు నిర్మాణాలపై ప్రత్యేక నివేదిక సమర్పించాలని ఎస్ఈ ని ఆదేశించారు. ఏటుకూరు రోడ్ లోని యార్డ్లో ఇళ్లల్లో వచ్చే హానికర వ్యర్థాలను డిస్పోస్ చేసే మిషన్ కు షెడ్డు ఏర్పాటు చేయాలన్నారు. పొన్నూరు రోడ్లో నిర్మాణం జరుగుతున్న ఏబీసీ పనులు శరవేగంగా పూర్తి చేయాలన్నారు. బుడంపాడు చెరువు వాకింగ్ ట్రాక్ ఇప్పటి వరకు చేపట్టిన పనులు ప్రతిపాదనలు, చేపట్టాల్సిన పనులు వివరాలను సమర్పించాలన్నారు. ఈ పర్యటనలో సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ ఈ వెంకటేశ్వరరావు, సీఎంఓఎస్



డాక్టర్ శాంతి కళ, స్థానిక కార్పొరేటర్ దుర్గ డిసిపి సూరజ్ కుమార్, ఈ ఈ లు సుందరామిరెడ్డి, విష్ణు, వేణుగోపాల్, అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు ప్రసాదంలో అపచారం నిజమని సీట్ రిపోర్ట్‌తో స్పష్టం

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో వైసీపీ పాలన కాలంలో కల్తీ నెయ్యి వాడిన మాట నూటికి నూరు శాతం వాస్తవం. నెయ్యి రసాయనాలతో నిండి ఉందని సిట్ దర్యాప్తులో తేలిందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఏపీఎస్పీహెచ్సీఎల్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, ఏపీ ఎం ఎస్ ఐ డి సి చిల్లపల్లి శ్రీనివాసరావు , ఛైర్మన్ షేక్ రియాజ్ లు పేర్కొన్నారు. మంగళవారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కల్తీ నెయ్యితో శ్రీవారి లడ్డూ ప్రసాదం చేయ్యడంవల్ల వైసీపీ పాలనలో ఈ ఘోర అపచారం చోటు చేసుకుందన్నారు. సిట్ ఈ విషయాలు చెప్పినా వైసీపీ ఎదురు దాడి చేస్తోందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వైసీపీ హయాంలో నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ లో తీవ్ర అవినీతి, అధర్మ చర్యలు చోటు చేసుకున్నాయన్నారు అసలు ఆవులుగానీ, డెయిరీ వ్యాపారంగానీ లేని కంపెనీలకు ఆవు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ కట్టబెట్టారు. ఆ సంస్థలకు కనీసం పాలు సేకరించే వ్యాపారం కూడా లేదు. ఇందుకోసం నిబంధనలను అడ్డగోలుగా మార్చారని విమర్శించారు. మోనో గ్లిజరైట్స్, లాక్టిక్ యాసిడ్, బీటా కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్, పామ్ కెర్నల్ ఆయిల్ లాంటివి వాడి ఆ సింథటిక్ నెయ్యి చేశారని సిట్ చెప్పిందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో ప్రాథమిక ఆధారాల ప్రకారం జంతు కొవ్వు కలిసిందని విదిదితీ ఎన్ డి డి బి నివేదికల్లో స్పష్టంగా పేర్కొంది. అయితే ఇప్పుడు సిట్ చేసిన దర్యాప్తులో అసలు పాలే లేకుండా



కేవలం రసాయనాలు వాడారని తేలింది. అంటే మొదటి రిపోర్టు మహా పాపం అయితే... సిట్ రిపోర్టు చూస్తే వైసీపీ శ్రీవారి విషయంలో మహా నీచానికి దిగజారినట్లు అర్థం అవుతోందన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్ డి డి బి అధికారికంగా ఇచ్చిన నివేదికలను అనుసరించి గళమెత్తారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ చర్యలను ఎండగట్టారన్నారు. పాలు లేవు.. పెరుగు లేదు.. వెన్న లేదు అయినా నెయ్యి తయారైంది. అదెలాగో తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న మేధావికే తెలుసని ఎద్దేవా చేశారుఓ పద్ధతి ప్రకారం తిరుమలను అవినీతి కేంద్రంగా వైసీపీ హయాంలో వినియోగించుకున్నారు. తిరుమల లడ్డూకి నెయ్యి సరఫరా చేసేందుకు కాంట్రాక్టర్లకు సంబంధించిన 4 నిబంధనలను ఓ ప్లాన్ ప్రకారం కావాలనే వైసీపీ హయాంలో మార్చారు. దీంతోనే నకిలీ, కల్తీ నెయ్యి కంపెనీలకు గేట్లు తెరిచారన్నారు. ప్రతి కేజీ కల్తీ నెయ్యి సరఫరాకు రూ.25 మేర కమీషన్ ను చిన్న స్థాయి నాయకులు దండుకుంటే... కోట్ల రూపాయల వాటాలను హవాలా మార్గంలో పెద్ద నాయకులు జేబులో వేసుకున్నారు. ఇది ఓ కుట్ర... నేరం అన్నారు. వైసీపీ అయిదేళ్ళ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేస్తే అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా అయింది. ఇది వాస్తవం కాదని జగన్ అండ్ కో అలిపిరి మెట్ల దగ్గర ప్రమాణం చేయగలరా?సిట్ నివేదిక ద్వారా 2019 నుంచి 2024 వరకూ టిటిడికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన ఎ3గా ఉన్న పోమిలి జైన్, ఎ4గా విపిన్ జైన్, సారిక జైన్, పూనం జైన్ తోపాటు పలువురు నిందితులుగా ఉన్నారు. కల్తీ నెయ్యి తయారు చేసేందుకు మోనో గ్లిజరైడ్, పామాయిల్ ను ఎక్కడెక్కడ కొన్నారో కూడా ఆధారాలు బయటపడ్డాయన్నారు. భరత్ భాయ్ ఠాగూర్ అనే హవాలా ఏజెంట్ ద్వారా రూ.12 కోట్ల 55 లక్షలు వైసీపీ పెద్దలకు చేరాయని అని చెప్పారు. ఈ కల్తీ నెయ్యి సరఫరా చేసిన వైష్ణవి డెయిరీ, భోలే బాబా డెయిరీలకు అండగా నిలిచిన పెద్దలు వైసీపీ ప్యాలెస్ లోనే ఉన్నారని, ఈ వాస్తవాలు బయటకు వస్తాయనే భయంతోనే వైసీపీ వాళ్ళు భుజాలు తడుముకొంటూ గోలగోల చేస్తున్నారని విమర్శించారు.

# కెఎల్‌యులో నూతన ఆవిష్కరణలపై అవగాహన సదస్సు

**తాడేపల్లి,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** వర్సిటీలోని ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో స్టార్టప్‌ను ఏవిధంగా ప్రారంభించాలనే,స్టార్టప్‌లకు ప్రభుత్వ ప్రోత్సాహం ఏ విధంగా పొందాలనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి మంగళవారం వర్సిటీలోని రోజ్‌హాల్లో ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంధ్ర ఏంజెల్ నెట్‌వర్క్ కో ఫౌండర్ అండ్ ఇన్వెస్టర్ డైరెక్టర్ అబ్దుల్ రియాజ్ ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్ ప్రాముఖ్యత గురించి, వాటికి గవర్నమెంట్ ఇచ్చే సపోర్టు గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వివరంగా సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ,ప్రొ వీసీలు డాక్టర్ ఎ.వి.ఎస్.ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకటరామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విజయరత్నం,తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ రద్దుకు డిమాండ్

**కొల్లిపర,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కార్మికుల హక్కులను లేబర్‌కోడ్స్ హరించివేయడం దురదృష్టకరమని సిఐటియు జిల్లా నాయకుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.ఈ నెల 12వ




తేదీ జరిగే దేశవ్యాపిత సమ్మె నోటీస్‌ను మంగళవారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గంట నేహాకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కొల్లిపర మండలంలోని ఆశ కార్యకర్తలు సమ్మెలో పాల్గొంటారని చెప్పారు.బ్రిటీష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి కార్పొరేట్లకు అనకూలంగా లేబర్ కోడ్లు తీసుకురావడం శోచనీయమన్నారు.ప్రభుత్వం తీసుకున్న విధానం వలన కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునేందుకు సమ్మె చేసుకునేందుకు అధికారం లేకుండా పోయిందన్నారు.ఆ హక్కును హరించివేశారన్నారు.కార్మికుల పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు మార్చటం విచారకరమన్నారు.గత సంవత్సరం నవంబరు 21వ తేదీ నుంచి లేబర్ కోడ్లు అమలులోకి వచ్చాయని శివసాంబిరెడ్డి చెప్పారు.29 కార్మిక చట్టాలు రద్దయ్యాయన్నారు.దేశంలోని కేరళ రాష్ట్రం మాత్రమే లేబర్ కోడ్లు అమలును నిరాకరించడం జరిగిందని మిగిలిన రాష్ట్రాలు నిరాకరించకపోవడం బాధాకరమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార,ప్రతిపక్ష పార్టీలు లేబర్ కోడ్లును సమర్థిస్తూ ఓటు వేయడం అన్యాయమని శివసాంబిరెడ్డి తెలిపారు.ఫిబ్రవరి 12వ తేదీ కొల్లిపరలోని అంబేద్కర్ విగ్రహం నుండి నిర్వహించే ప్రదర్శనలలో కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఆక్రమణల తొలగింపుకు పోలీసుల ఆదేశం

**కొల్లిపర, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లిపర ప్రధాన రహదారి,డ్రెయినేజీ ఆక్రమణలకు పాల్పడినవారు వెంటనే ఆక్రమణలను తొలగించాలని కొల్లిపర ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ ఆదేశాలు జారీచేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ వ్యాపారులు ఆక్రమణలకు పాల్పడిన కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంద న్నారు.ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణదారుల వలన ట్రాఫిక్‌కు అంతరాయంతో



పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రసాద్ పేర్కొన్నారు.ఆక్రమణల తొలగింపు వ్యవహారంలో పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల వ్యవధిలో ఆక్రమణలను తొలగించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ హెచ్చరించారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణా తరగతులు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి3(ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో యోగా గురువు మేడూరి ఉదయ్ భాస్కర్ పర్యవేక్షణలో ఉచిత యోగ శిక్షణా తరగతులు ఫిబ్రవరి 12



నుండి తెనాలి ఆర్టీసి బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా గల ఈ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయటం జరిగిందని,రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ తెలిపారు.ఈ యోగా శిక్షణ తరగతులకు తెనాలి పరిసర ప్రాంత ప్రజలు వచ్చి యోగా శిక్షణ పొంది యోగాతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిందిగా కోరుతున్నామని,ఈ యోగా క్లాసులు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించబడునని,కావున ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాల్సి ందిగా కోరుకుంటు న్నామన్నారు. మరిన్ని వివరములు కొరకు యోగా గురువు మేడూరు ఉదయభాస్కర్ ఫోన్ నెంబర్ 9441410207 కు సంప్రదించాల న్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ,యోగా గురువు మేడూరి ఉదయభాస్కర్,అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్,కార్యదర్శి ఎలెక్ట్ మల్లాది అర్జున్,తిరుమలశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఈద్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 3(ప్రభాతవార్త):** మంగళవారం షబ్ఎబరాత్ (పెద్దల పండగ) సందర్భంగా, స్థానిక చెంచుపేటలోని ఈద్గా ప్రాంగణాన్ని తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలతో, ముస్లిం సోదరులు షబ్ఎ బరాత్ ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేలా చెంచుపేట లోని ఈద్గా ప్రాంగణాన్ని మునిసిపల్ సిబ్బందితో పారిశుద్ధ్య పనులను చేపిస్తున్న రాష్ట్ర మైనారిటీ



ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ జాకీర్ హుస్సేన్ మరియు కూటమి ప్రభుత్వ నాయకులు.

# గుండాలు, అల్లరి మూకలపై వైకాపా సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి పోలీసులకు ఫిర్యాదు

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా వైసీపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్న గుండాలు, అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రవీంద్ర నాయక్ కు ఫిర్యాదు చేశారుఈ సందర్భంగా ఇంచార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు మీద, వారి ఇంటి మీద వారి కార్యాలయపై టిడిపి గుండాలు, అల్లరి మూకలు దాడి చేసి విధ్వంసం సృష్టించారన్నారు.రాష్ట్రం అంతటా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి ఇదే తరహా రౌడీయిజం, కక్షపూరిత రాజకీయమే చేస్తున్నారని విమర్శించారు. తిరుపతి లడ్డు విష ప్రచారంపై సిబిఐ, సిట్ నివేదికలో ఎటువంటి కొవ్వు కలవలేదని చెప్పిందని, అయినా ఈ కూటమి ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైన మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన ఇంకా విష ప్రచారం చేయాలని బ్యానర్లు వేసి ప్రజలను మోసం చేసి మత విద్వేషాలను రెచ్చగొట్టే కార్యక్రమం చేపట్టడం దారుణమన్నారు. జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు మీడియా సమావేశంలో ఏదో ఆవేశంలో మాట్లాడిన మాట తప్ప ఉద్దేశపూర్వకంగా మాట్లాడింది కాదు అని



స్పష్టం చేశారు.లాండ్ ఆర్డర్ ని కాపాడాల్సిన పోలీసులు కూడా ప్రేక్షక పాత్ర వహించి చూడడం గమనార్హం. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మీద విష ప్రచారాలు చేసి రాజకీయం చేయొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మేకా అంజిరెడ్డి, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకే సునీత, గుంటూరు జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆర్దల చిన్నారి యాదవ్, మంగళగిరి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు మాదాల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపర్రు,కొప్పర్రులో పొలం పిలుస్తుంది

**పెదనందిపాడు ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త)** రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ 100 పూర్తి చేసుకోవాలని గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని అన్నపర్రు కొప్పరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో వారు పాల్గొని రైతులు ఈ క్రాప్ బుకింగ్ కచ్చితంగా 100 మేరా చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతుల తమ ఫోన్ లోనే పంట నమోదు చేసుకునేటువంటి సదుపాయం ఉందని తిశితిలీలీ 2.0 యాప్‌లో డౌన్లోడ్ చేసుకొని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. అనంతరం కొప్పరు లో సాగులో ఉన్న శనగ పంటను పరిశీలించి, వేరు కుళ్ళు తెగులు ఎండు తెగులు ప్రధాన సమస్యలు ఉన్నాయని కనుక రైతులు 1కేజీ ట్రైకోడెర్మా విరిడి ని 100 కేజీ ల మాగిన పశువులు ఎరువులో కలిపి 21 రోజుల వరకు తేమవుండేటట్లు చూసుకొని 5 కేజీల వేపపిండిని కలిపి ఆఖరి దుక్కిలో




వేసుకోవాలన్నారు. అదే విధంగా విత్తనం వేసేటప్పుడు ఒక కేజీకి 10 గ్రాములు విరిడి ని విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే పై తెలిపిన వేరు కుళ్ళు ఎండు తెగులు నివారించుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమాలలో ఎఇఓ ప్రవీణ్ వీహెచ్ఏ గోపీనాథ్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# చేతివృత్తిదారులకు వెల్డింగ్ మిషన్లు అందజేత

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి మండలం కాజ గ్రామంలో ఇద్దరు లబ్ధిదారులకు స్థానిక టిడిపి నాయకులు వెల్డింగ్ మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇద్దరూ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ



నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి మంత్రి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటున్నారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గాదె పిచ్చి రెడ్డి, గుంటూరు ఛానల్ 2 చైర్మన్ మాణిక్యాల రవి, మండల కార్యదర్శి చింకా కోటేశ్వరరావు రావు, కాజ గ్రామ ఉపాధ్యక్షులు పోతురాజు శ్రీనివాసరావు, మాణిక్యాల గోపి, పల్లబోతుల సాయి కృష్ణ, బొప్ప వాసవి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వెస్ట్ మారేడిపల్లి ప్రభుత్వ బాలికల కళాశాల దళిత విద్యార్థిని జి. వర్షిణి మృతి కి బాధ్యులు ఐన ఆ కళాశాల లెక్చరర్స్ మధుర. శ్రీ లక్ష్మి. ప్రిన్సిపాల్ డి. నాగరమణి లను అరెస్ట్ చేయాలనీ ఆల్ ఇండియా ఎస్సి. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం తెలంగాణ అధ్యక్షురాలు ఎమ్. దశకుమారి ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఫోరం కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షిణి పట్ల కుల వివక్షతో జరిగిన వేధింపులు వల్లే వర్షిణి తీవ్ర మనో వేదనతో మృతి చెందిందని తెలిపారు. మృతి చెంది రెండు వారాలు పూర్తిఅ వుతున్నా.. బాధ్యులను ఇంతవరకూ ఎందుకు అరెస్ట్ చేయలేదని.. ఇంటర్మీడియట్ కమీషనర్. కార్యదర్శి. ఆర్జేడీ అధికారులు పట్టించికోకపోవడం అత్యంత దారుణం ఇది కుల వివక్షత అన్నారు. డి ఐ ఈ ఓ వడ్డెన్న వర్షిణి మృతి కి బాధ్యులు తో కుమ్మక్కు తో అవడం ద్వారా అన్యాయం జరుగుతుంద న్నారు.నగర పోలీస్ కమీషనర్. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేసారు. ఇలాంటి ఘటనలలో బాధ్యులు కు సరైన శిక్షలు వేయకపోవడం తోనే... రాష్ట్రంలో దళితుల పైన దాడులు. కుల వేధింపులు అధిక మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు.బాధ్యులు పైన తక్షణమే చట్టం ప్రకారం చర్యలు తీసికోకపోతే ప్రజా ఆందోళన చెప్పడతామని ప్రకటించారు. మృతురాలి తల్లిదండ్రులు కు కోటి రూ.. ఎక్సగ్రేస్సియా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో అడ్వకేట్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్. రాయప్ప. రాష్ట్ర చీఫ్ అడ్వైసర్ డాక్టర్: వీ. ఎల్. రాజు హై కోర్టు అడ్వకేట్ స్ స్రామాట్ నరేంద్ర. పిమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న మున్సిపల్/కార్పొరేషన్ ఉపాధ్యాయులకు పిఎఫ్



సౌకర్యం కల్పించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు పాఠశాల విద్యా కమిషనర్ కె .విజయరామరాజు కు వినతిపత్రం సమర్పించారు. 2022లో మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖ పరిధిలోకి తీసుకువచ్చారని అప్పటినుండి ఈ ఉపాధ్యాయులకు జీతం నుండి పిఎఫ్ తగ్గింపు జరగడం లేదని ఇది ప్రభుత్వ సర్వీస్ నిబంధన విరుద్ధమని ఒక ఉద్యోగి తప్పకుండా పిఎఫ్ సౌకర్యం లేదా సిపిఎస్ సౌకర్యం ఉండాలని కానీ ఇలా జరగడం లేదని కమిషనర్ దృష్టికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. రాష్ట్రంలో 400 మంది పీఈటీలకు బీపీఈడి కోర్స్ చేయడానికి వేసవి సెలవు లలో బ్రిడ్జి కోర్స్ లేదా క్రాష్ కోర్స్ చేయడానికి అనుమతి ఇవ్వాలని, అర్హత గల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ తెలుగు మరియు హిందీ పదోన్నతులు పదోన్నతులు కల్పించాలని, ఎంఈఓ లకు బదిలీలు చేపట్టాలని ఇంకో ఉపాధ్యాయ సమస్యలు అనేక ప్రాతినిధ్యం చేయడం జరిగింది. కమిషనర్ కు ప్రాతినిధ్యం చేసిన వారిలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జె .శ్రీనివాసరావు వి .జయప్రకాష్ నాయుడు, టి. వెంకటరమణ, కె.సత్యనారాయణ రాజులు పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో కేంద్ర బడ్జెట్‌పై విశ్లేషణ

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 30సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండు, మూడురోజుల్లో నిర్వహిస్తున్న కేంద్ర బడ్జెట్ విశ్లేషణ కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 4వ తేది సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో విశ్లేషణ సభ జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ,ప్రముఖ విశ్లేషకులు కె.ఎస్.లక్ష్మణ రావు,హిందూ కళాశాల విశ్రాంత అర్థశాస్త్ర శాఖాదిపతి పి.వేణుగోపాల్,ఆడిటర్ కె.శివశంకరరెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొని బడ్జెట్‌ని విశ్లేషిస్తారు.సభకు విశ్రాంత అర్థశాస్త్ర శాఖోపన్యాసకులు సి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు.ఈ విశ్లేషణ కార్యక్రమానికి ఆసక్తిగల వారు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో బడ్డీకొట్టులు,టిఫిన్, తోపుడు బళ్లు, ట్రై సైకిల్ అందజేత

**మంగళగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారు. మంగళవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని 26వ వార్డుకు చెందిన షేక్ కరీమున్ లకు టిఫిన్ బళ్లు అందజేశారు. 28వ వార్డుకు చెందిన మునిగెటి లక్ష్మి, టిడ్కోకు చెందిన టంగుటూరు సరితకు బడ్డీ కొట్టు, 20వ వార్డుకు చెందిన పల్లారపు రమణకు తోపుడు



పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ట్రై సైకిల్ ను స్థానిక నాయకులు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 3వ వార్డుకు చెందిన గెద్దం అంజమ్మ, 29వ వార్డుకు చెందిన తోట దుర్గ, 25వ వార్డుకు చెందిన ఊట్ల కుమారి, బండి, 21వ వార్డుకు చెందిన మునగాల నాగమల్లేశ్వరరావుకు ట్రై సైకిల్ అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు, ఇస్త్రీ బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఎందరో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయ న్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, 3వ వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, 25వ వార్డు అధ్యక్షులు బిట్రా కోటేశ్వరరావు, 28వ వార్డు అధ్యక్షులు తురకా వీరశేఖర్ బాబు, 26వ వార్డు అధ్యక్షులు గంజి లక్ష్మయ్య, బట్టు చిదానంద శాస్త్రి, పోతల సింహాచలం, తోట కరుణకుమార్, కట్టె పోగు ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలి : సిపిఎం పిలుపు

**పెదనందిపాడు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగానూ రైతులు, కార్మికులు, సగటు ప్రజలకు వ్యతిరేకంగాను ఉందని, ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం కొత్త వెంకట శివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయ రంగానికి, దళిత, గిరిజనుల అభివృద్ధి కి నిధుల కేటాయింపులు తగ్గించారని చెప్పారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం లక్షల ఎకరాల సాగు భూములను కట్టబెట్టే చర్యలకు బడ్జెట్లో శ్రీకారం చుట్టారని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి కి నిధులు తగ్గించారని, మరోవైపు 125 రోజులు పని దినాలు చూపుతామని ప్రకటించారని, బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అది ఎలా సాధ్యం అవుతుంది అని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం కేవలం 1,500 కోట్లు కేటాయించారని, విభజన చట్టం లో వాగ్దానం చేసినట్లుగా, రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, రాజధానికి చట్టబద్ధత కల్పించే చర్యలు చేపట్టలేదని చెప్పారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణానికి నిధులు



కేటాయించ లేదన్నారు. మొత్తంగా పరిశీలిస్తే ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగానూ పేదలకు వ్యతిరేకంగానూ ఉందన్నారు. కాబట్టి దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపి స్పేస్ టెక్ సమ్మిట్‌లో కిట్స్ విద్యార్థుల ప్రతిభ

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా, పొన్నూరు నియోజకవర్గం, చేబ్రోలు మండలంలోని వడ్లమూడి గ్రామ



పరిధిలో ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్ కాంపిటీషన్లో మా కళాశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపి ఆరోవ స్థానంలో నిలిచారని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ..మా కళాశాలలో ఈసీఈ విభాగం రెండవ సంవత్సరం చదువుతున్న యం.యామిని, యం.విజేత, పి.టీనాలక్ష్మీ ప్రసన్న, డా.అన్నవరపు అంబికా పర్యవేక్షణలో జాతీయస్థాయిలో జరిగిన ఏపి స్పేస్ టెక్ సమ్మిట్ కాంపిటిషన్‌లో కన్సలేషన్ విభాగంలో బహుమతి సాధించారని చెప్పారు. గత మూడు రోజులు పాటు విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన ఈ పోటీల్లో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 300 జట్లకు పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. ఈ కాంపిటేషన్లో తమ కళాశాల విద్యార్థులకు 6వ బహుమతి రావడం తమకెంతో గర్వంగా ఉందని హర్షం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో తమ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇప్పటికే మా కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే కాంపిటేటివ్ పోటీలలో పాల్గొని విజేతలగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి విద్యార్థులను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. బహుమతి సాదించిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, కళాశాల ప్రిన్సిపల్ డా.పి.బాబు, కళాశాల డైరెక్టర్ డా.కె.హరిబాబు, ఈసీఈ హెచ్ఓడి డా.ఎన్.ఆదినారాయణ, గైడ్ డా.అంబికా అన్నవరపు మరియు అధ్యాపకులు అభినందించారు.

# పిడిఎస్ బియ్యం విక్రయాలు జరిపితే నేరం

గుంటూరు, ఫిబ్రవరి 3 : జిల్లాలో రేషన్ దుకాణాలలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి, వారి సిబ్బందితో కలసి విస్తృతంగా తనిఖిలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఫిబ్రవరి నెలలో రేషన్ పంపిణి జరుగుతున్న పలు చౌక ధరల దుకాణాలలో పౌర సరఫరాల సిబ్బంది ఆకస్మికగా తనఖిలను నిర్వహించి వాటిలో వ్యత్యాసాలు గుర్తించిన రేషన్ దుకాణాల డీలర్లపై 6ఎ, క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగిందని వివరించారు.



గుంటూరు నగరంలో రేషన్ షాప్ నెంబర్ 0781095, 0781106, 0781141 లో తనిఖీలను నిర్వహించగా ఆ దుకాణాల్లో బియ్యం తక్కవగా ఉండటాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. రేషన్ షాపుల నెంబర్లు 0781003, 0781018, 0781015 లో తనిఖీలను నిర్వహించగా వాటిలో బియ్యం ఎక్కువగా ఉండటాన్ని గుర్తించడం జరిగిందని చెప్పారు. తాడేపల్లి మండల పరిధిలో రేషన్ షాప్ నెంబర్ 0793014 లో తనిఖిలను నిర్వహించగా అచ్చట కూడా బియ్యం తక్కవగా ఉండటాన్ని గుర్తించి డీలర్లపై కేసులను నమోదు చేయడం జరిగిందని చెప్పారు.ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఒక కేజీ బియ్యమును 40/ రూపాయలు వెచ్చించి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బలవర్ధకమైన బియ్యాన్ని తమ అవసరాలకే వినియోగించుకోవాలని కార్డుదారులకు విజ్ఞప్తి చేశారు. విటమిన్ బి 12, ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి బలవర్ధకమైన పోషకములతో కూడినవన్నారు. ఎవ్వరికీ విక్రయించరాదని అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన సరుకులు అమ్మినా, కొనినా తీవ్ర నేరంగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# శ్రవణానందంగా శ్రీసాయి సంగీత కళా నిలయం 17వ వార్షికోత్సవం

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శ్రీసాయి సంగీత కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు తిన్నలూరి శ్రీహరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం సంస్థ 17వ వార్షికోత్సవం శ్రవణానందంగా,దృశ్యానందంగా జరిగింది.సుమారు 52మంది చిన్నారులు తీయగా అన్నమయ్య కీర్తనలను గానం చేశారు.అనంతరం సీనియర్స్,కీబోర్డు కళాకారులు భక్తిగీతాలను ఆలాపించారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి, అతిధులు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ముఖ్యఅతిధులుగా వివా ది స్కూల్ డైరెక్టర్ కోయ శ్రీనివాసరావు,హెల్త్ హాస్పటల్ డాక్టర్ దుంప రవీంద్రరెడ్డి,టుబాకో బోర్డు మెంబర్,కొప్పురావూరి అగ్రో ప్రొడక్ట్ ఫౌండర్ కె.రమేష్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఏఐఆర్ బి హైగ్రేడ్,టిటిడి ఆర్టిస్ట్ బి.భువనేశ్వరికి సంగీత సుధామయి బిరుదు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.అతిధులు



మాట్లాడుతూ చిన్నారుల్లో మన సంస్కృతి,సాంప్రదాయాలను ప్రోత్సహిస్తున్న తిన్నలూరి శ్రీహరిబాబును ప్రశంసించారు.కార్యక్రమానికి వ్యాఖ్యతగా నృత్య కళాభారతి అధ్యక్షులు నాట్యాచార్యులు ఎన్.బాలు వ్యవహరించారు.గానం చేసిన కళాకారులకు తబలపై కె.విజయ్ పాల్,డోలక్ పై ఎస్.వెంకట్,ప్యాడ్స్‌పై టి.ఈశ్వర్ చక్కటి వాయిద్య సహకారం అందించారు.ప్రత్యేక కార్యక్రమంగా చిన్నారులు చేసిన కోలాట నృత్యం దృశ్యానందాన్ని కలిగించింది.

# ఘనంగా ముగిసిన గుంటూరు టి10 క్రికెట్ లీగ్ పోటీలు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర పవనిజం అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 3 రోజులుగ జేకేసీ గ్రౌండ్‌లో టి10 క్రికెట్ లీగ్ పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. , ఫైనల్ పోరు రసవత్తరంగా,ఉత్కంఠ భరితంగా సాగింది,ఛాంపియన్స్ గ నవాబ్ 11 జట్టు విజయం సాధించింది. రన్నర్స్ గ గుంటూరు మిర్చి జట్టు గెలుపొందారు. విజేతలకు మాజీ ఎం ఎల్ సి రాయపాటి శ్రీనివాస్,మాజీ మంత్రి డొక్కా మాణిక్యరావు,డా,నిమ్మల శేషయ్య లు బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు దాతల ద్వారా ప్రత్యక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ యువత క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు,నిత్యజీవనంలో వ్యాయామము తప్పనిసరి అన్నారు .రాయపాటి మాట్లాడుతూ క్రీడలతోనే సమాజంలో ప్రత్యక గుర్తింపు వస్తుందని,కావున ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు,డా,శేషయ్య మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకే క్రీడాపోటీలను నిర్వహించడం పవనిజం అసోసియోషన్ చేస్తున్న కృషిని అభినందించారు,క్రీడాకారులకు భోజనవసతి కల్పించడం విశేషం,మొత్తం 24 జట్లు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేశారని,అలాగే పోటీలకు సహకరించిన దాతలను అధ్యక్షులు కొణిదె గోపీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించార . కార్యక్రమంలో దుర్గాప్రసాద్,కిషోర్, వినోద్, అంజి,భరత్, యశ్వంత్ తదితరులు పోటీలను పర్యవేక్షించారు.



